వీలేఖరులు కావలెను
నర్సీపట్నం, కొయ్యూరు,
కేడీపేట, గొలుగొండ,
చింతపల్లి, రావికమతం,
మాకవరపాలెం, తాళ్లపాలెం.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీకు ఆస్తి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై మమ్మల్ని
సంప్రదించండి
6303988189

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 253 విశాఖపట్నం, 27 జూలై 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00
Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## వరద బాధితులందరికీ అండగా ఉంటాం



ఏపీ సీఎం వైఎస్ జగన్ ఇవాళ కోనసీమలోని గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఇప్పటికే గోదావరి వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల్ని ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు ఇతర సాయం చేస్తోంది. అదే సమయంలో వారిని నేరుగా కలుసుకుని భరోసా ఇచ్చేందుకు సీఎం జగన్ అక్కడికి వెళ్లారు. హెలికాప్టర్ లో మొదలైన సీఎం జగన్ ప్రయాణం, ఆ తర్వాత లాంచికి, అనంతరం ట్రాక్టర్ కు మారింది.

కోనసీమలో జగన్ ఓదార్పు కోనసీమలోని గోదావరి వరదల వల్ల నష్టపోయిన లంక గ్రామాల ప్రజలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. ఇవాళ ఉదయం తాడేపల్లి నుంచి నేరుగా గంటి పెదపూడి కి హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి వశిష్ట గోదావరి నదిలో లాంచీ లో ప్రయాణం చేశారు. అనంతరం ట్రాక్టర్ పై ఎక్కి పి. గన్నవరం మండలంలోని పుచ్చకాయల వారి పేట, ఉడిముడి లంక, బూరుగులంక, అరిగిల వారి పేట, ప్రాంతాల్లో పర్యటించారు. కొన్ని ప్రాంతాల్లో కాళీ నడకన బాధితులు వద్దకు వెళ్లి వరదల్లో ప్రభుత్వ సహాయక చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.

భారీ వర్షంలోనే పరామర్శలు ఓవైపు భారీ వర్షం కురుస్తున్నా కోనసీమ జిల్లాలో ముఖ్యమంత్రి జగన్ పర్యటన మాత్రం నిరాటంకంగా కొనసాగుతోంది.ఇవాళ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాలకు వెళ్లిన జగన్ అక్కడ బాగా చూసుకున్నారా అని వరద బాధితుల్ని ప్రశ్నించారు.అక్కడ అందుతున్ సాయంపై పలు ప్రశ్నలు వేశారు. వరదల కారణంగా జనం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని నేరుగా విన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. నేరుగా ముఖ్యమంత్రే వచ్చి ఓదార్చడంతో స్థానికులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్లకు ఎన్ని మార్కులేస్తారని ప్రశ్న వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో సీఎం జగన్.. బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఆరా తీసిన సందర్భంగా వారిని మరో ప్రశ్న కూడా వేసారు. జిల్లా కలెక్టర్ కు ఎన్ని మార్కులు వేయవచ్చు అని వరద బాధితులను ముఖ్యమంత్రి అడిగారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతంలో వాలంటీర్లు బాగా చూసుకున్నారని వరద బాధితులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెప్పారు. ఒకపక్క వాతావరణం అనుకూలించక పోయిన మరో పక్క వర్షం పడుతున్న కొనసీమ లంక గ్రామాల్లో ముఖ్యమంత్రి పర్యటన కొనసాగుతోంది.

## ఆగస్టు 1 నుండి 15 వరకు 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమాన్ని ఆగస్టు 1 నుండి 15వ తేది వరకు ప్రతి రోజు సూచించిన విధముగా నిర్వహించాలని జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలక్టరు కలెక్టరేట్ సమావేశ మందిరములో హర్ ఘర్ తిరంగ కార్యక్రమ నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలక్టరు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను ప్రభుత్వ ఆదేశముల ప్రకారము నిర్వహించడానికి గాను జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. అధికారులు వారిని నిర్దేశించిన విధంగా కార్యక్రమాలను ఆయా తేదీలలో నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు గావించాలన్నారు. జిల్లాకు ఆరు లక్షల జాతీయ జెండాలు రానున్నాయన్నారు. వాటి పంపిణీకి తగు చర్యలు చేపట్టాలని జి.వి.ఎం .సి అధికారులు మరియు జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ పథకాల వద్ద సెల్ఫీలు దిగడం, గ్రూప్ డిస్కషన్లు, వ్యాసరచన పోటీలు, క్విజ్ లు, డాన్సులు / డ్రామా/ మ్యూజిక్ / పెయింటింగ్, ర్యాలీలు, సైకిల్ ర్యాలీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 1వ తేదీన గ్రామ / వార్డు సచివాలయాల పరిధిలో ప్రజలకు అవగాహన

(మిగతా 2లో)

## డాక్ యార్డ్ కాంట్రాక్ట్ కార్మికుని హత్య ?

### జింక్ తుప్పల్లో సిద్ధార్థ శంకర్ పట్నాయక్ మృతదేహం లభ్యం



గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాకలో ఒడిశా వాసి , మింది లో నివాసముంటున్న సిద్ధార్థ శంకర్ పట్నాయక్ దారుణ హత్యకు గురయ్యాడు. పీకపై తెగిన గాయాలు ఉండటంతో హత్య చేసి ఉంటారని తెలుస్తుంది. ఈ సమాచారం మందిన వెంటనే సిటీ క్రైం ఎడిసి గంగాధర్ రావు సంఘటనా స్థలికి వెళ్లి హత్య జరిగిన ప్రదేశాన్ని చుట్టుపక్కల పరిశీలించి వివరాలను సేకరించారు. పీకపై కత్తితో కోసి నట్లు గాయం ఉండటంతో ఇదే హత్య జరిగి ఉండే ఉంటుందని , ఆ కోణంలో దర్యాప్తు జరుపు తున్నారు. హంతకులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిందిలో నివశిస్తున్న సిద్ధార్థ్ శంకర్ పట్నాయక్ విశాఖ డాక్యార్డ్ కాంట్రాక్ట్ పని చేస్తున్నట్లు తెలిసింది. మృతుడు సోమవారం రాత్రి హత్యకు గురై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. జింకు తుప్పల్లో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు గాజువాక పోలీసులకు సమాచారం అందగా , గాజువాక పోలీసులు తక్షణమే

(మిగతా 2లో)

## ఆర్కే బీచ్‌లో మహిళ గల్లంతు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం సముద్రంలో గల్లంతయిన సాయి ప్రియను వెతికేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సూచించారు. మంగళవారం ఆమె 3వ జోన్ పరిధిలోని ఆర్కే బీచ్ లో మహిళ గల్లంతయిన ప్రాంతాన్ని జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గల్లంతైన మహిళ సాయి ప్రియను వెతికేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేవీ అధికారులు హెలికాప్టర్, బోట్లు ద్వారా గాలింపు చర్యలు ముమ్మరంగా చేస్తున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. మల్లికార్జునతో ఫోన్లో మాట్లాడుతూ తీరప్రాంతం వెంబడి గస్తీ, హెచ్చరిక బోర్డులు, గార్డుల తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తీరం వెంబడి హెచ్చరిక బోర్డులు గార్డుల ఏర్పాటుకై సంబంధిత అధికారులతో మాట్లాడామని, గార్డుల నియామాకం ఏర్పాటుకై

(మిగతా 2లో)

## ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఏలేరు కాలువలోకి దూసుకెళ్లిన క్వారీ లారీ

### సంఘటనలో డ్రైవర్ దుర్మరణం





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రమాదవశాత్తు అదుపు తప్పి ఏలేరు కాలువలోకి క్వారీ లారీ దూసుకెళ్లిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి రూరల్ పోలీసులు, మృతుడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లి మండలం ఊడేరు పంచాయతీకి చెందిన సురభి సూరిబాబు (49) దర్జీ నగర్ ఒక స్టోన్ క్రషర్ నుంచి ఇంటి నిర్మాణం చేసే పిక్కను సబ్బవరం తీసుకు వెలు తుండగా మార్గ మధ్యలో తుమ్మపాల బొజ్జన్న కొండ సమీపంలో ఉన్న రోడ్డు పక్క ఏలేరు కాలవలోకి లారీ దూసుకెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవింగ్ చేస్తున్న సూరిబాబు లారీ బోనట్లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని కాలవలో పడిన లారీని, మృతదేహాన్ని క్రేన్ ల సహాయంతో బయటకు తీశారు. స్థానిక డిఎస్పి సునీల్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను సేకరించారు. కాగా మృతుడు లారీ డ్రైవర్ గా రోజువారీ కార్మికుడి పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె అంగవైకల్యరాలు, కాగా మరో కుమారుడు ఉన్నారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయా మంటూ బంధువులు సంఘటన స్థలంలో రోదించిన తీరు పలువురిని కంటతడి పట్టించింది. మృతదేహాన్ని అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రూరల్ ఎస్సై సిహెచ్ నర్సింగరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీని బయటికి తీసే సహాయక చర్యల కార్యక్రమంలో రూరల్ సీఐ జి శ్రీనివాసరావు, పూడేరు గ్రామ పెద్దలు, డిప్యూటీ తహసిల్దార్ వై శ్రీ రామ్ మూర్తి, రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, పాల్గొన్నారు.

## పోర్టులను రాష్ట్రాలే అభివృద్ధి చేసుకోవచ్చు

న్యూఢిల్లీ: భారతీయ పోర్టుల చట్టాన్ని సవరిస్తూ తీసుకురాబోతున్న కొత్త బిల్లు వలన మైనర్ పోర్టులపై రాష్ట్రాలు తమ అధిపత్యాన్ని కోల్పోబోవని పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద్ సోనోవాల్‌తెలిపారు. ఇండియన్ పోర్ట్స్ బిల్లు 2022 ద్వారా మైనర్ పోర్టులపై ఇప్పటి వరకు ఆయా రాష్ట్రాలు చెలాయిస్తున్న ఆధిపత్యాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందా అని రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ మారిన పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే పోర్ట్‌ల చట్టాన్ని సవరించాలని ప్రతిపాదించినట్లు చెప్పారు.

కొత్తగా ప్రతిపాదించిన పోర్టుల బిల్లుపై ఫెడరల్ స్ఫూర్తికి అనుగుణంగా ఇప్పటికే పలు దఫాలు తీర ప్రాంత రాష్ట్రాలతో తమ మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరిపినట్లు సోనోవాల్ తెలిపారు. ఈ సంప్రదింపులలో ఆయా రాష్ట్రాలు చేసిన పలు సలహాలు, సూచనలను ముసాయిదా బిల్లులో పొందపరచడం జరిగింది. ఈ బిల్లు ద్వారా ఆయా రాష్ట్రాలు తమకు నచ్చిన విధంగా పోర్టుల రంగాన్ని అభివృద్ధి చేసుకునే వెసులుబాటు ఉందని మంత్రి పేర్కొన్నారు.ఎప్పుడో 1908లో తీసుకువచ్చిన ఇండియన్ పోర్ట్స్ చట్టంలోని అనేక అంశాలకు కాలదోషం పట్టింది. నౌకా వాణిజ్యం, రేవుల అభివృద్ధి, నిర్వహణలోసాధించిన పురోగతికి అవి ఏమాత్రం అనుగుణంగా లేవు. మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆధునికతో కూడిన

(మిగతా 2లో)

## ఏపీ ఈఏపీ సెట్ ఫలితాల విడుదల



ఏపీ ఈఏపీ సెట్ రాసిన విద్యార్థులు తమ ఫలితాలను చెక్ చేసుకునేందుకు పలు వెబ్ సైట్లలో అవకాశం కల్పించారు. ఇందులో ప్రధానంగా https://cets.apsche.ap.gov.in/ వెబ్‌సైట్ లో ఫలితాలను ఉంచారు. AP EAPCET Results 2022 ఫలితాల లింక్ పైన క్లిక్ చేసి హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేసి సెర్చ్ చేస్తే ఫలితం తెలుసుకోవచ్చు.

ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏపీ ప్రభుత్వం నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ 2022 ఫలితాలు ఇవాళ విడుదలయయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ ఫలితాలను విడుదల చేశారు. ఇంజనీరింగ్, వ్యవసాయ కోర్సుల్లో కలిపి మొత్తం 3 లక్షలకు పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 2.82 లక్షల మంది పరీక్షలు రాశారు. ఇందులో ఇంజనీరింగ్ లో 89.12 శాతం మంది, వ్యవసాయ విభాగంలో 95.06 శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారు.

గతంలో ఈఏపీసెట్ ఫలితాల్లో ఇంటర్మీడియట్ మార్కులకు ప్రభుత్వం వెయిటేజీ కల్పించేది. కానీ ఈసారి మాత్రం ఇంటర్ మార్కుల వెయిటేజీ లేదు. కాబట్టి ర్యాంకులన్నీ ఈఏపీసెట్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే ఉన్నాయి. ఈ ర్యాంకుల ఆధారంగా నేరుగా కౌన్సిలింగ్ కు హాజరై ఇంజనీరింగ్, వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు అవకాశం కల్పించారు.

## ఇండోనేషియా సదస్సులో ఆచార్య డి.వి.ఆర్ మూర్తి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇండోనేషియాలో లోంబాక్ నగరంలో యూనివర్సిటీ ఆఫ్ మాతరం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఏయూ జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి పాల్గొన్నారు. అసోసియేషన్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం టీచర్స్(ఏస్పికామ్), మాతరం విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. 'డెవలప్‌మెంట్ జర్నలిజం అండ్ ఇండియా ఎక్స్‌పీరియన్సెస్' అంశంపై కీలకోపన్యాసం అంజేశారు. రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు, ప్రసంగాలలో ఆచార్య మూర్తి పాల్గొన్నారు. భాతరీయ మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, వార్తా పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు,

(మిగతా 2లో)

## ఋషికేష్ ఆశ్రమంలో గురువుల ఆరాధన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామి ఆరాధన మహోత్సవాలను విశాఖ శ్రీ శారదాపీఠం శాస్త్రోక్తంగా నిర్వహించింది. చాతుర్మాస్య దీక్ష చేపట్టిన విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు మంగళవారం ఋషికేష్ ఆశ్రమంలో నిర్వహించిన ఆరాధనోత్సవాలలో పాల్గొన్నారు. గురువులు ఆరాధన సందర్భంగా సంస్కృత గ్రామం మత్తూరు నుండి వచ్చిన పండితులను సత్కరించారు. శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామి వారిని స్మరిస్తూ హారతులిచ్చి పూజలు నిర్వహించారు. విశాఖ శ్రీ శారదాపీఠం గురు పరంపరలో అత్యంత ముఖ్యులు సచ్చిదానందేంద్ర స్వామివారు, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామివారికి ఆయన పరమ గురువులు ఆయన సమాధి పొందిన రోజును ఆరాధనోత్సవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడుతూ అపర శంకరులుగా సచ్చిదానందేంద్ర స్వామివారికి గుర్తింపు ఉందని, శంకర భాష్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారని తెలిపారు. కర్నాటక రాష్ట్రం హోళె నర్సిపూర్ కేంద్రంగా ఆధ్యాత్మిక వికాసానికి విశేష కృషి చేశారని వివరించారు. మత్తూరు గ్రామాన్ని సంస్కృత గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత కూడా సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామిదేనని తెలిపారు. ఋషికేష్, హరిద్వార్ ఆశ్రమాలకు చెందిన పలువురు సాధు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## ఆగస్టు 1 నుండి 15 వరకు 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి

కల్పించాలని, ఆగస్టు 2వ తేదీన పింగళి వెంకయ్య ఉత్సవాలు నిర్వహించాలని, ఆగస్టు 3వ తేదీన స్వాతంత్ర సమరయోధుల విషయమై అవగాహన సెమినార్లు నిర్వహించాలని, ఆగస్టు 4వ తేదీన యూనివర్సిటీ, కాలేజ్, పాఠశాల స్థాయిలో దేశభక్తి పాటలపై పోటీలు, ఆగస్టు 5వ తేదీన ప్రధాన పట్టణాలలో దేశభక్తిని పెంపొందించే నాటకాలు మరియు ఏకాపాత్రాభినయాలు ఏర్పాటు చేయాలని, ఆగస్ట్ 6వ తేదీన దేశభక్తిని చాటే ఛాయాచిత్ర ప్రదర్శనల ఏర్పాటు, 7వ తేదీన ర్యాలీలు, 8వ తేదీన డ్రాయింగ్ %ు% పెయింటింగ్, వకృత్వపు పోటీలు, తదితరాలు, 9వ తేదీన దేశభక్తి కార్యక్రమంపై సాంస్కృతిక ఉత్సవాలు, 10వ తేదీన వి.వి.గిరి జయంతోత్సవాలు, 11వ తేదీన హెరిటేజ్ వాక్, 12వ తేదీన క్రీడల పోటీలు, 13వ తేదీన జాతీయ జెండాతో సెల్ఫీలు దిగడం, 14వ తేదీన స్వాతంత్ర సమరయోధుల ఇళ్ల వద్ద స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మాన కార్యక్రమం, 15వ తేదీన పాదయాత్రలు / ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పై కార్యక్రమాలకు సంబంధించి తప్పనిసరిగా డాక్యుమెంటేషన్ చేపట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా ఫారెస్టు అధికారి అనంత్ శంకర్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డాక్ యార్డ్ కాంట్రాక్ట్ కార్మికుని హత్య ?

సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు పీకపై కత్తితో కోసిన గాయాలు కనిపించడంతో ఎవరో హత్య చేసి ఉంటారని పోలీసులు భావించారు. సంఘటన స్థలనికి క్లూస్ టీంతో పరిశీలించారు. హత్యకు సంబంధించిన కారణాలను దర్యాప్తు జరిపి హంతకులను కఠినంగా శిక్షిస్తామని గాజువాక పోలీసులు తెలిపారు.

## ఆర్కేబీచ్‌లో మహిళ గల్లంతు

సంబంధిత అధికారులతో మాట్లాడమని, కమ్యూనిటీ గార్డులను ఏర్పాటుకై పోలీసు అధికారులతో చర్చించామని తెలిపారు. ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు సముద్ర తీరం వెంబడి నిషేధిత ప్రాంతాలలో సందర్శకులు దిగరాదని, హెచ్చరిక బోర్డులు జివిఎంసి పెట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## పోర్టులను రాష్ట్రాలే అభివృద్ధి చేసుకోవచ్చు

క్రియాశీలమైన మార్పులతో ఇండియన్ పోర్ట్స్ బిల్లు 2022ను ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ బిల్లు అంతర్జాతీయ బాధ్యతలకు అనుగుణంగా దేశంలోని రేవుల సుస్థిరాభివృద్ధిని కాంక్షిస్తుంది. అలాగే తీరప్రాంత రాష్ట్రాలు, కేంద్రం పరస్పర సహాయ సహకారాల ద్వారా పోర్టుల అభివృద్ధికి ఈ బిల్లు దోహదం చేస్తుందని మంత్రి చెప్పారు.

## ఇండోనేషియా సదస్సులో ఆచార్య డి.వి.ఆర్ మూర్తి

న్యూ మీడియా తదితర అంశాలపై ప్రసంగించారు. ఇండోనేషియాలోని పలు విశ్వవిద్యాలయాలు ఆచార్య మూర్తిని ఆహ్వానించి ప్రత్యేక ప్రసంగాలను ఏర్పాటు చేసాయి. ఏయూ జర్నలిజం విభాగంతో కలసి పనిచేయడానికి కొన్ని విశ్వవిద్యాలయాలు ఆసక్తిని వ్యక్తం చేసాయి.

# నేడు బిజిలి మహోత్సవం

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** బిజిలి (విద్యుత్) మహోత్సవ కార్యక్రమాన్ని జులై 27వ తేదీన పార్వతీపురంలో నిర్వహిస్తున్నట్లు బిజిలి మహోత్సవ నోడల్ అధికారి మరియు ఎన్.టి.పి.సి సీనియర్ మేనేజర్ జె.ఎస్.ఎన్.వి.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన జారీ చేశారు. అజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉజ్వల్ భారత్, ఉజ్వల్ భవిష్యత్, 2047 నాటికి ఇంధనం నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 27వ తేదీన పార్వతీపురం ఐటీడీఏ గిరి మిత్ర సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ పాల్గొంటారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి విద్యుత్తు, గ్రామాల విద్యుదీకరణ, విద్యుత్తు పంపిణీ, విద్యుత్తు పథకాలు, విద్యుత్తు కార్యక్రమాల విధానం తదితర అంశాలపై లఘు చిత్రాలను ప్రదర్శించి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యుదీకరణ పై లబ్ధిదారుల అభిప్రాయాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.29వ తేదీన సీతంపేటలో ఐటిడిఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# 27 న "అవతలివైపుకే" ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జూలై ఇరవైఏడోతేదీ సాయింత్రం ఆరుగంటలకు విశాఖపట్నం పౌరగ్రంథాలయం పెద్దహాలులో అరసం కార్యదర్శి ఉప్పలఅప్పలరాజు రచించిన కవితలసంపుటి "అవతలివైపుకే" ఆవిష్కరణ సభ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయరచయితలసంఘం కార్యవర్గ సభ్యులు పీ.శ్యామ సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు.అరసం నిర్వహించే ఈసభకు యు.పి.ఎస్ .సి. పూర్వసభ్యులు ఆచార్య కె.ఎస్ .చలం అధ్యక్షతవహిస్తారు. అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండలక్ష్మీనారాయణ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఆచార్య చందు సుబ్బారావు ప్రారంభోపాన్యాసం చేస్తారు. అరసంరాష్ట్ర ప్రధానకార్యదర్శి వల్లూరి శివప్రసాద్ ,ఫీచర్స్ ఇండియా దినపత్రిక సంపాదకులు భరణికాన రామారావు, అతిధులుగాపాల్గొనే ఈసభలో డా"కె.జి.వేణు కావ్య సమీక్షచేస్తారు. ఈసాహిత్య సభకు కవులూ, కళాకారులూ, రచయితలూ, సాహిత్యాభిలాషులందర్నీ సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలియజేస్తున్నామన్నారు.

# ఆదివాసీల పక్షాన్న నిలిచిన ఏకైక నాయకుడు జగన్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గత ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించాయని ఆదివాసీల పక్షాన్న నిలబడ్డ ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డినని లిపాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అని అన్నారు. పాడేరు మండలం డోకులూరు గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 163 గడపకు భాగ్యలక్ష్మి వెళ్లి అక్కడ వారితో మాట్లాడారు. ఇంటింటికీ వెళుతూ ప్రభుత్వం ఈ మూడేళ్లలో అందించి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంట్లో ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారన్న విషయాలను తెలుసుకున్నారు. ఎవరైనా అర్హత ఉండీ కూడా ఇప్పటి వరకూ ప్రభుత్వ పథకం పొందని వారికి అవగాహన కల్పించారు. గడప గడపలోనూ శాసన సభ్యులు కొట్టుగళ్ళి భాగ్యలక్ష్మి అపూర్వ స్పందన లభించింది. ప్రభుత్వం అందించిన పథకాలను వివరించడమే కాకుండా తమ సమస్యలను వినేందుకు ఎమ్మెల్యే తమ ఇంటి వద్దకే రావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటోన్న సమస్యలను శాసన సభ్యుల వారికి వివరించారు. ఈ సందర్భంగా కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజనులంటే ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎనలేని అభిమానం ఉంది ఆదివాసీయులుంటే ప్రాంతానికి ప్రత్యేకంగా అల్లూరి సీతారామరాజు పేరిట జిల్లాను కేటాయించారని, ఇది స్వాతంత్ర్య భారత చరిత్రలోనే ఎవరూ చేయలేని పనిగా ఆమె అభివర్ణించారు. భవిష్యత్‌లో గిరిజనుల మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్టుగా పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో ప్రతి మారుమూల పల్లెకు వెళ్లాలనే రహదారి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి తెలిపారు. దీని కోసం వైయస్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రచించిందని 2024లోనూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మనమంతా ఓట్లేసి గెలిపిస్తే గిరిజన ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనకమ్మ, స్థానిక సర్పంచ్ కుర్జా సన్నిబాబు, సర్పంచ్‌లు సీదేరి రాంబాబు, కించేరి రాంబాబు, గబ్బడి చిట్టిబాబు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సచివాలయాల ద్వారా నిరంతర పౌర సేవలు అందించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాల ద్వారా నిరంతరం పౌర సేవలు అందించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళవారం ఆమె 3వ జోన్, 15వ వార్డు పరిధిలోని సింహాద్రిపురం 112వ సచివాలయాన్ని వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనా సౌలభ్యం కొరకు దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి ఇంటి వద్దకే ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, దానిని నిర్వీర్యం చేయకుండా కార్యదర్శులు, ప్రజల అవసరాలను తీర్చాలని ఆదేశించారు. ప్రజలు పెట్టుకున్న స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ప్రజలకు అందించే ఇళ్ల పట్టాలు, పింఛన్, జగనన్న తోడు తదితర సంక్షేమ పథకాలు పెండింగ్ ఉండరాదని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి "దిశ" యాప్ ను డౌన్లోడ్ చేయాలని, ప్రతి ఒక్కరూ మోటార్ వాహనం పై వెళ్ళినప్పుడు రక్షణగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు వివరించాలని మహిళా పోలీసులను ఆదేశించారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని వారంలో ఒకరోజు తమ సొంత వాహనాలను వదిలి ప్రజారవాణా వాహనంపై సచివాలయాల విధులకు రావాలని కార్యదర్శులకు సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మీ పరిసరాలలో ఉన్న ప్రతి దుకాణాలకు తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# జాతీయ జీవనసాఫల్య అవార్డు కు ఎంపికైన మంత్రి వెంకటస్వామి

**శ్రీకాకుళం, కల్చరల్:** ప్రముఖ సామాజిక, సంఘ సేవకులు డాక్టర్ మంత్రి వెంకట స్వామి జాతీయస్థాయి జీవనసాఫల్య అవార్డు కు ఎంపిక య్యారు. ఈమేరకు ఆయనకు ఐ కెన్ ఫౌండషన్-హుమంటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు2022 సెలక్షన్ కమిటీ నుండి డాక్టర్ మంత్రి కి సమాచార పత్రం అందింది. రానున్న ఆగస్టు15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హరియానా రాష్ట్రంలో అవార్డు ను అందించి సత్కరించనున్నారు. గత 30 ఏళ్లుగా సామాజిక చైతన్యం కోసం ఇప్పటివరకూ ఎయిడ్స్,పల్స్ పోలియో, రక్తదానం , స్త్రీ హక్కులు వంటి 40 అంశాలపై 66 వేలకు పైగా ప్రజా చైతన్య కార్యక్రమాలకు సేవలందించారు. వీరి సేవలను గుర్తిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి75 వరకు అవార్డులతో వివిధ సేవా సంస్థలు, ప్రభుత్వాలు గౌరవించాయి. కర్ణాటక ఎక్ట్ అకాడమీ డాక్టరేట్ ప్రధానం చేసి ఈయనను గౌరవించింది. రోటరీ వంటి సంస్థ నుండి 17 అంతర్జాతీయ అవార్డులు కూడా ఈయనకు లభించాయి.

జాతీయ స్థాయిలో గౌరవం లభించడం తో జిల్లాలోని వివిధ స్వచ్ఛంద, కళా, సాహిత్య, సంస్థల ప్రతినిధులు, సన్నిహితులు ఈ అవార్డు గ్రహీత ను అభినందించారు.

బుధవారం 27-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం గ్రీష్మ ఋతువు
ఆషాఢ మాసం

పంచాంగం

తిథి : బ. అమావాస్య సా. 11.21
నక్షత్రం : పునర్వసు ఉ. 07.04 వ.
వర్జ్యం : ఉ. 03.57 ల 05.43





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


# శ్రీకాకుళంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్

**శ్రీకాకుళం:** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యకమంలో భాగంగా శ్రీకాకుళానికి తొలి హైస్కూలు ఎన్.టి.ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం, స్థానికంగా పని చేస్తున్న గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా 28 వ తేదీ గురువారం ఉదయం సమైక్యతా ర్యాలీని నిర్వహిస్తున్నారు. మత సామరస్యానికి సంకేతంగా హిందూ, క్రైస్తవ, ముస్లిమ్ మతాలకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ ర్యాలీకి అగ్రభాగాన జాతీయ పతాకాలు చేయాలని, నాయకత్వం వహిస్తారు. ఆయా మతాలకు చెందిన వందలాదిగా ప్రజలు పాల్గొంటారు. పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. వివిధ కళాశాలలకు చెందిన యువతీయువకులు వందల సంఖ్యలో పాల్గొన బోయే ఈ ప్రదర్శన ఒక రికార్డు కానున్నది. తెల్లని వస్త్రాలను ధరించమని అందరినీ కోరుతున్నారు. దేశభక్తి దేశ సమైక్యత, మత సామరస్యం వంటి అంశాలను నినాదాలో వినిపించనున్నారు. ప్రజాదరణ పొందిన దేశభక్తి సినీగీతాలు కూడ ర్యాలీ లో వినిపించనున్నారు. గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం, పూర్వ విద్యార్థుల సంఘాల సంయుక్త ఆభ్యార్థన, ఒక సమిష్టి బృందం కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్నది. ర్యాలీలో జాతీయ పతాకాలు ( మాత్రమే )రెపరెపలాడతాయి.ఉదయం 9.30గం.లకు మున్సిపల్ గ్రౌండ్ లో సమికరించబడి, 3 లైన్సుల్గా ఏర్పడి ప్రదర్శనకులంతా బ్యానర్లతో, 10 గం, కు ర్యాలీగా బయలు దేరతారు. 7 రోడ్లకూడలి , స్టేట్ బ్యాంకు, సూర్యమహల్ జంక్షన్ మీదుగా ప్రభుత్వ బాలురు పాఠశాకు చేరి, అక్కడి మైనాదానంలో ముగిస్తుంది. నిర్వహణకు జిల్లా మున్సిపల్ అధికారులు మంచి సహకారం అందజేస్తున్నారని అద్యక్షులు వి. జి. కె. మూర్తి, ప్రధాన కార్యదర్శి జామి భీమ శంకర్ ప్రెస్స్ మీట్ లో తెలిపారు.

# చిన్న కథ



'ఏంటీ, టిపిన్ రెడీ అయిందా? అప్పుడే ఎమ్డింపావు!' స్నానంచేసి బయటికొచ్చి వంటింట్లో ఉన్న వంటావిడకి వినబడేలా అరిచాను.

'నువ్వెళ్లి బట్టలేసుకుని రా! ఈలోగా రెడీ చేస్తారు! అరగంటదాకా అవ్వదుగా నీ మేకప్పు?' అంది సోఫాలో కూర్చుని రామకోటి రాసుకుంటున్న మా ఆవిడ.

పాత సినిమాల్లో ప్లీడరు గుమాస్తాలా జారిపోయే కళ్లజోడులోంచి పైకిచూస్తూ నవ్వాకటీ!

అమ్మనీ.. ఎంతమాటనేసింది! లాభంలేదు. కాస్త క్లుప్తంగా ముగించి, ఇవాళ ఎలాగైనా ఇరవైతొమ్మిది నిమిషాలకే బయటపడిపోవాలి. ఇంత వయసొచ్చి అద్దం ముందు అలంకారాల విషయంలో మాటపడటం కంటే అవమానమేముంటుంది?

స్నానానంతరం గదిలోకి రాగానే మొత్తం లైట్లన్నీ వేసేస్తాను ఎప్పుడూ.

'సిఎమ్ఆర్ షాపింగ్ మాల్‌లా మొత్తం అన్ని లైట్లూ వేసెయ్యాలా? డ్రెస్సింగ్ టేబుల్ ముందున్న లైటొక్కటి చాలదా?'

అని అశరీరవాణి పలికింది. అటువంటి మాటలకి భయపడ్డానికి నేనేమన్నా కంసుణ్ణా? ఇగ్నోర్ ఐసే!

బ్లూటూత్ స్పీకర్‌లో అదేదో పాటొస్తోంది... 'సూర్యా...డివో, చంద్రూ...డివో' అంటూ!

పాటకి సింకవుతుందని డియో కొట్టేసుకున్నాను. ఆనక పౌడర్ డబ్బాలోంచి ఉధృతంగా పడుతున్న పౌడర్ అలా ధారాళంగా జారి, నాచేతిలోకంటే మా విజయనగరం నియోజకవర్గంలోనే ఎక్కువగా పడింది.

కంప్యూటర్ స్క్రీన్‌మీద, నా రెండు ఫోన్లమీద, బీరువాలో పెడదామనుకుని వారంరోజులుగా బద్ధకిస్తున్న ఇస్త్రీ బట్టలమీద, మావూరి గంటస్థంభంమీద... ఇలా విశ్వాంతరాళాలయందూ పౌడరంతా వ్యాప్తిచెంది గది మొత్తం అఘోరాల అడ్డాలా తయారైంది.

నేనేమో తను కనిపెట్టడానికి కూడా ఆస్కారం లేనట్టుగా శుభ్రంగా తుడిచేద్దామని ఆ పక్కనేవున్న చున్నీతో ఇలా మొదలెట్టానోలేదో...

అదిగో, ఆ దుర్ముహూర్తంలోనే తలుపు తట్టింది తను. మనకేమో దుస్తులు మార్చుకునే సమయంలో 'పూర్తి' స్వేచ్ఛ కావాలి. ఇలా మధ్యలో ఇంట్రబెల్సవీ ఉంటే చిరాకు. అయినా ఖచ్చితంగా వస్తుంది తను. ఎందుకంటే తనకి ఆ సమయంలోనే కొన్ని జీవితకాలపు కీలక నిర్ణయాలకు సంబంధించిన విషయాలు జ్ఞాపకం వస్తాయి.

నేను సితార సినిమాలో భానుప్రియలా తలుపు సగమే తీసి, తల మాత్రమే బయటపెట్టి 'ఏంకావాలి?' అనడిగాను.

'నీతో మాటాడాలి. తలుపు తియ్!' అంటూ తనే తీసుకుని.. సారీ, తోసుకుని లోపలికొచ్చేసింది.

గదిలోకొస్తూనే 'కెవ్....!' అనే ఆర్తనాదస్వరం వినిపించింది.

'ఏంటిదంతా? పౌడరుందా ఖాళీ చేసేశావా? నువ్వు రాసుకున్న దానికంటే బట్టలమీదా పెట్టెలమీదా పోసిందే ఎక్కువుంది!' అంటూ అటూఇటూ చూస్తోంది.

'ఏంకావాలి బన్నీ?' అనడిగాను.

'నువ్వు వెనకాల దాచిన చున్నీ!' అంటూ తీసుకుంది.

అది అశోకా శాండల్ పౌడర్ వాసనేసింది.

'దీంతో తుడిచావా?'

కోర్టులో జడ్జిగారు 'ఈ కత్తితోనే పొడిచావా?' అని అడిగినట్టు అడిగితే ఏంచెప్తాం? అవునంటూ అటికి పిడతలా బుర్రూపాను.

సరే, తనూ ఇహ చేసేదేంలేక ఆ మెత్తటి, వెచ్చటి పొడి చున్నీతోనే అదంతా తుడవడం మొదలెట్టింది.

'ఏదో మాటాడాలని చొరబడింది ఇవన్నీ తుడవడానికా?' అంటూ నీళ్లని న్యూట్రిన్ చాక్లెట్లా నములుతూ ప్రశ్నించాను.

'అవును, మర్చేపోయాను. ఏంటి క్లియర్‌గా చెప్పు జగదీషూ, మనం ఇల్లు కట్టుకుందామా వద్దా?'

'నేను పదినిమిషాల్లో గీత చేసిన ఇడ్లీలు తినేసి బండెక్కకపోతే హాస్పిటలుకి చేరుకోలేను. మా బయోమెట్రిక్ పద్ధతంతా ఇప్పుడు మారిపోయింది. తొమ్మిది దాటి ఫింగర్ వేసేవాళ్లని అందరూ నేరంనాదికాదు ఆకలిది సినిమాలో ప్రభని చూసినట్టు చూస్తున్నారు.

మా ఆర్.ఎమ్.ఓ. మేడమయితే అటెండెన్స్ రిజిస్టర్లో ఆకుపచ్చింకు పెన్నుతో గుండ్రంగా, అందమైన చుక్కలు పెట్టేస్తున్నారు. పోయిన సంక్రాంతికి అవన్నీ కలిపి మంచి ముగ్గొకటి పెట్టించాను ఆవిడచేత. ఇంత సంక్లిష్టమైన సందర్భాలలో ఇటువంటి అనుచితమైన చర్చలవీ అసంగతమని నా అభిప్రాయం! ఏమంటావు?' అంటూ తలకాయ దువ్వుకోడం మొదలెట్టాను.

నా భాషకి నాకే భయమేసింది. మరీ పరవస్తు చిన్నయసూరిలా తయారవుతున్నాను ఈమధ్య!

'నీ తలకాయ్!' అనేసి బయటికెళిపోయింది.

అవును. నా తలకాయేగా దువ్వుకుంటున్నానూ?

పళ్లెం ముందేసుకుని కూర్చున్నాను. ఇడ్లీ కుక్కరు మూతనిలా తియ్యగానే వైకుంఠలోకం టైపులో పొగలు వ్యాపించాయి.

ఆవిరికుడుముని ఆర్టిస్టిక్‌గా కొయ్యడంలో అందెవేసిన చెయ్యి తనది. ఇలాంటివాళ్లు ఆస్తుల పంపకాలవీ ఎంచక్కా చెయ్యగలరు. తూకమేసి చూసినా ఓ ముక్క ఎక్కువా రాదు, ఇంకొకటి తక్కువా కాదు. తనని సర్‌ప్రైజ్ చేద్దామని అదే పని నేనొకసారి చేశాను.

రామాపురం అను గ్రామంలో ధర్మయ్య నలుగురు కొడుకులూ ఆస్తి తగాదాలతో కొట్టుకుచచ్చేలా వచ్చాయి ముక్కలన్నీ! అప్పట్నించి ఇక ఈ కటింగులవీ మనకనవసరమని మానుకున్నాను.

చెట్నీలేం చేసింది? వేరుశనగా, అల్లం ఎలాగూ రొటీను. కాస్త పుల్లపుల్లగా, కారంకారంగా తగిల్తే బావుంటుంది కదా?

వెంటనే 'మాగాయలోన పెరుగేసుకుంటా...!' అంటూ ఎలుగెత్తి పాడగానే చిన్న కప్పులోకి 'ఇంత' మాగాయ తీసుకుని దాంట్లో 'అంత' పెరుగేసి కలిపిచ్చింది వంటావిడ.

ఇటువంటి హడావిడిలో కొత్తిమీర గురించి అడగడం అనవసరమని ఊరుకున్నాను. మామూలుగా అయితే పాపం సేమ్యా పాయసంలో తప్ప అన్నిట్లోనూ వేస్తుంది మా కొత్తిమీరా జాస్మిన్!

అల్లప్పచ్చట్లో బెల్లంకంటే అల్లమెక్కువై కల్లల్లోంచి నీల్లొచ్చేసి తల్లడిల్లిపోయాను. సాయంత్రం వచ్చాక దాన్ని పునఃప్రక్షాళన చెయ్యమని ఆర్డరేశాను.

అల్పాహారం అనల్పంగా తీసుకోవాలి. లేకపోతే నాలుగింటివరకూ ఉండడం కష్టమవుతోంది. మధ్యలో ఓటీలోంచి బయటికొచ్చి ఓ టీ తాగుతానంతే! పన్నెండయ్యేసరికి ఆత్మారాముడు అగ్గిరాముడై కూర్చుంటున్నాడు.

'అక్కడ నీలం మూత డబ్బాలో జంతికలున్నాయి. కవర్లో వేసి పట్టుకెళ్లు. మరీ నాలుగుదాకా అంటే ఉండడం కష్టం' అంటూ రామకోటి పుస్తకాన్ని రాములవారి పాదాల దగ్గరుంచి నాదగ్గరకొచ్చింది.

'జంతికలంటే గుర్తొచ్చింది, 'ఒకపరి' పాట చూశావా బన్నీ?' అంటూ జనాంతికంగా అడిగాను.

'నీకివన్నీ మాటాడ్డానికి టైముందేం?' అంటూ కథ నచ్చని హీరో రచయితని అవమానించినట్టు స్టోరీ సిట్టింగ్ మధ్యలోనే లేచెళిపోయింది.

ఇక చేసేదేముంది? కథని సంచిలో పడేసుకుని హాస్పిటల్‌బాట పట్టాడీ రచయిత!

ఇవి ప్రతిపొద్దు ముచ్చట్లు.
కొచ్చెర్లకోట జగదీశ్

విశాఖ సమాచారమ్

బుధవారం 27-7-2022

# కదంబ విశిష్టత

కదంబ మొక్కను రుద్రాక్షాంబ అని కూడా అంటారు. ఇది ఆకు రాల్చదు. ఎప్పటికీ ఆకుపచ్చగా ఉంటుంది. నీడను ఇస్తుంది. అడవులలో ఎక్కువగా పెరుగుతుంది. దీని పూలు గుండ్రంగా ఉంటాయి. దీని పుష్పాల నుంచి అత్తర్లు కూడా తయారు చేస్తుంటారు. దీని కలపను బొమ్మల తయారీకి ఉపయోగిస్తారు. ఉత్తరభారతంలో దీన్ని కృష్ణవృక్షమనీ, దక్షిణభారతంలో పార్వతీవృక్షమనీ అంటారు. మన సంస్కృతి సంప్రదాయాలలో ఎన్నో మొక్కలకు ఎంతో ప్రత్యేకత ఉంది.అలాంటి ప్రత్యేకత కలిగిన మొక్కలలో కదంబ ఒకటి.

ఈ వృక్షానికి, కృష్ణుడికీ చాలా సంబంధం ఉంది. రాధాకృష్ణుల ముచ్చటలు ఈ వృక్షం నీడలోనే జరిగాయంటారు. అందుకే కృష్ణవృక్షం అంటారని పురాణాలు చెబుతున్నాయి. దక్షిణాదిలో అమ్మవారిని 'కదంబవనవాసిని' అంటారు. కదంబ వృక్షానికి 'ఓం శక్తిరూపిణ్యై నమః' అనే మంత్రంతో పూజ చేసినట్లైతే రోగనివారణ జరుగుతుందని చెబుతారు పండితులు. గ్రహదోషాలు తొలగించుకోవడానికి అమ్మవారి స్వరూపమైన కదంబవృక్షానికి పసుపు, కుంకుమలు, పూలతో అర్చన చేయాలని, అలా పూజ చేసిన తర్వాత పెరుగన్నాన్ని పార్వతీదేవికి నివేదించాలి. హనుమంతుడి పుట్టుకకు మూలం కదంబం.. అంతేకాదు, సాక్షాత్తు పార్వతీ స్వరూపం ఈ వృక్షం. ఎంతో పవిత్రమైన ఈ కదంబ వృక్షం గురించి భగవద్గీత, మహాభారతంలో కూడా ప్రస్తావించారు.

కదంబ వృక్షం చూడటానికి ఎంతో పెద్దగా ఉండి ఈ పూలు గుండ్రని ఆకారంలో కలిగి ఉంటాయి.ఈ పుష్పాలను ఎక్కువగా లలితాదేవి పూజలో ఉపయోగిస్తారు.

అదేవిధంగా ఈ వృక్షాన్ని ఉపయోగించి వివిధ రకాల బొమ్మలను తయారు చేస్తారు.అన్ని రకాల వృక్షాలు మాదిరిగా ఈ చెట్టు ఆకులు రాలవు ఎల్లప్పుడూ పచ్చగానే కనిపిస్తుంది.

కదంబ చెట్టు ఔషధాల గని.. ఎన్ని రోగాలను నయం చేస్తుందో తెలిస్తే ఆశ్చర్యపోతారు.

కదంబ చెట్టు దక్షిణ, ఆగ్నేయాసియాలో కనిపించే అందమైన సతత హరిత వృక్షం. ఈ చెట్టు ముఖ్యంగా ఔషధ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఎందుకంటే ఇది అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుంది. దాని ఆరోగ్య ప్రయోజనాలను తెలిస్తే ఆశ్చర్యపోతారు..

1. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేస్తుంది. అనేక అధ్యయనాల ప్రకారం.. కదంబ చెట్టు ఆకులు, బెరడు, వేళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఈ చెట్టు ఆకులు మెథనాలిక్ సారాన్ని కలిగి ఉంటాయి. ఇది రక్తంలో అధిక చక్కెర స్థాయిలను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.

2. నొప్పి నివారణ కోసం కదంబ చెట్ల ఆకులు శరీరంలో నొప్పి, మంటలను తగ్గిస్తాయి. వాటి ఆకులను క్లాత్‌లో పెట్టి శరీరంలోని బాధిత ప్రాంతంలో గట్టిగా కట్టి నొప్పి తగ్గించవచ్చు. అనేక అధ్యయనాల ప్రకారం.. ఈ చెట్టు ఆకులు , బెరడు అనాల్జేసిక్ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి.

3. యాంటీమైక్రోబయల్, యాంటీ ఫంగల్ ఏజెంట్ పురాతన కాలంలో చర్మ వ్యాధుల చికిత్సకు దీనిని యాంటీమైక్రోబయల్ ఏజెంట్‌గా ఉపయోగించారు. ఈ సమయంలో ఈ చెట్టు సారాన్ని ఉపయోగించి ఒక పేస్ట్ తయారు చేసేవారు. దీని సారం బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా యాంటీమైక్రోబయల్ ఏజెంట్లుగా పనిచేస్తుంది.

4. కాలేయం కోసం-కదంబ చెట్టులో క్లోరోజెనిక్ ఆమ్లం ఉంటుంది. ఇది ఒక రకమైన యాంటీహెపాటోటాక్సిక్. అనేక అధ్యయనాల ప్రకారం.. కదంబ చెట్టు సారం కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

5. ఊబకాయం తగ్గించడంలో సహాయపడుతుంది. కదంబ చెట్టు మూల సారం ఊబకాయం తగ్గిస్తుంది.

6. క్యాన్సర్ కదంబ ఒక రకమైన యాంటిట్యూమర్ చర్యను ఉత్పత్తి చేస్తుంది. దీని ఉపయోగం ప్రోస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ సహా అనేక రకాల క్యాన్సర్లను తగ్గిస్తుంది. ఇది కణాల పెరుగుదలను పరిమితం చేస్తుంది. అవి పెరగకుండా నిరోధిస్తుంది.

రాధాకృష్ణుల ప్రేమకు సాక్ష్యంగా.. దేవతలకు ఇష్టమైన వృక్షంగా నిలిచిన కదంబ విశిష్టత ఏమిటంటేహైందవ సంస్కృతిలో కదంబ వృక్షానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ కదంబ మొక్కను రుద్రాక్షాంబ అని కూడా అంటారు. ఇక దక్షిణాదిలో జగజ్జనని..

**కదంబ చెట్టు:** హైందవ సంస్కృతిలో కదంబ వృక్షానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ కదంబ మొక్కను రుద్రాక్షాంబ అని కూడా అంటారు. దక్షిణాదిలో జగజ్జనని అమ్మవారిని కదంబవాసి అని అంటూ పూజలు చేస్తారు. ఇక హనుమంతుడి పుట్టుకకు మూలం ఈ వృక్షం. అంతేకాదు కృష్ణుడు .. గోపికల చీరలను దాచింది ఈ చెట్టుపైనే.. ఇక ఈ చెట్టు నీడలో పరిమళాలను ఆస్వాదిస్తూ రాధాకృష్ణుల ప్రేమాయణం కొనసాగిందని, అందుకే అంతటి విశిష్టతను సొంతం చేసుకుంది ఈ కదంబ వృక్షం. . భగవద్గీత, మహాభారతంలో కూడా ఈ మొక్క గురించి ప్రస్తావన వుంది.

కదంబ వృక్షం చాలా పెద్దది. దీని పుష్పాలు గుండ్రంగా బంతి వలె అందంగా ఉంటాయి. వీటిని లలితాదేవి పూజలో ప్రముఖంగా ఉపయోగిస్తారు. లిపలు రకాల బొమ్మల తయారీకి కూడా ఈ చెట్టు చెక్క పనికివస్తుంది. ఈ చెట్టు 45 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ మొక్క పెరిగేందుకు ఓ మోస్తరు నీరే సరిపోతుంది. ఉష్ణ మండల ప్రాంతంలో బాగా పెరిగే లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ వృక్షం ఇది ఆకురాల్చదు. ఎప్పటికీ ఆకుపచ్చగా ఉంటుంది. నీడను బాగా ఇస్తుంది. అడవులలో ఎక్కువగా పెరుగుతుంది. దీని పూలు నుంచి అత్తర్లు తయారు చేస్తుంటారు.

**పురాణాల్లో కదంబ వృక్షం ప్రస్తావన :** ఈ కదంబవృక్షానికి పురాణాల్లో రెండు రకాల పేర్లు ఉన్నాయి. ఉత్తరభారతం లో దీన్ని కృష్ణవృక్షమనీ, దక్షిణభారతం లో పార్వతీవృక్షమనీ అంటారు.

ఈ వృక్షానికి కృష్ణుడికీ మంచి అనుబంధం ఉంది. రాధాకృష్ణుల ముచ్చట్లు ఈ వృక్షం నీడలోనే జరిగాయంటారు. అందుకే కృష్ణవృక్షం అంటారని పురాణాలు చెబుతున్నాయి దక్షిణాదిలో అమ్మవారిని 'కదంబవనవాసిని' అంటారు. కదంబ వృక్షానికి 'ఓం శక్తిరూపిణ్యై నమః' అనే మంత్రంతో పూజ చేసినట్లైతే రోగనివారణ జరుగుతుందని చెబుతారు పండితులు గ్రహదోషాలు తొలగించుకోవడానికి అమ్మవారి స్వరూపమైన కదంబవృక్షానికి పసుపు, కుంకుమలు, పూలతో అర్చన చేయాలని, అలా పూజ చేసిన తర్వాత పెరుగన్నాన్ని పార్వతీదేవికి నివేదించాలి. హనుమంతుడి పుట్టుకకు మూలం కదంబం.. అంతేకాదు, సాక్షాత్తు పార్వతీ స్వరూపం ఈ వృక్షం.

# గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాడేరు శాసన సభ్యులు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. 75ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో గిరిజనుల పక్షాన నిలిచిన నేతలు అప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారని, ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆమె పునరుద్ఘాటించారు. కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో డోకులూరు గ్రామ సచివాలయం పరిధిలోడోకులూరు, వల్లపురం, దుమ్ముపుట్టు, వాకపల్లి, బొడ్డు మామిడి, డి. గొందూరు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన శాసనసభ్యులు గడప గడపకూ తిరుగుతూ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హత ఉండీ కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాలు పొందని వారితో మాట్లాడుతూ ఎలా పొందాలో అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు పొందిన వారితో మాట్లాడుతూ పథకాల ద్వారా వచ్చిన డబ్బులను ఎలా వినియోగించుకున్నారో అడిగి తెలుసుకున్నారు. చాలా మంది మేకలను కొనుక్కొని వాటి ద్వారా ఉపాధి పొందుతుండాన్ని చూసి శాసన సభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. రాజకీయ నాయకుల సిఫార్సు లేకుండా అర్హత ఉంటే చాలు మీ వాలంటీర్ ద్వారా గానీ, సచివాలయంలోగానీ సంప్రదిస్తే ప్రభుత్వం సంక్షేమ పథకం పొందడం భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ చూడని , ఎవ్వరూ చేయని పాలనను గౌరవముఖ్యమంత్రివర్యులు అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసులమ్మ, స్థానిక సర్పంచ్ సీదేరి రాంబాబ డోకులూరు సర్పంచ్ కురబోయిన సన్నిబాబు, కజ్జెలి సర్పంచ్ గబ్బడి చిట్టిబాబు, బర్సింగ్ సర్పంచ్ బోయిన చిట్టిబాబు, కించూరు సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీలు చిట్టెమ్మ, కృష్ణమూర్తి, డూరు సన్యాసిరావు,మహిళలు, వైయస్ ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళ రాష్ట్రపతి కావడం సంతోషకరం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ భారత రాష్ట్రపతిగా మొట్టమొదటి గిరిజన మహిళ రాష్ట్రపతి కావడం చాలా సంతోషకరమని గిరిజన హక్కుల చట్టాలు పూర్తిగా అమలు జరగతాయనే ఆశ భావం వ్యక్తం చేశారు అయితే గిరిజన మహిళ రాష్ట్రపతి కావడం భారతదేశ ఉన్న యావత్ గిరిజన జాతి ద్రౌపతి ముర్ముకు ఓటేసి గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపతి ముర్ముకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపుతున్నమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పెదబయలు మండల జనరల్ సెక్రటరీ కొర్రా నాగేశ్వరరావు పెదబయలు మండల సీనియర్ నాయకులు తైసభు త్రినాథ్,హుకుంపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు పల్టసింగి కామేశ్వరరావు,అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణంరావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారంజి ప్రసాద్,సికరి మాజీ ఎంపీటీసీ కాటరి బాలం నాయుడు టీడీపీ సీనియర్ నాయకులు బత్తిరి రామారావు,పాంగి త్రినాథ్, కిలో బందు, కొర్ర కామేశ్వరరావు, కొర్ర నాగేశ్వరరావు,కొర్ర చందు, సీదరీ సంకరారవు అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బెటి శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎ.పి.టి.ఎఫ్ 3వరోజు ధర్నా




**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విశాఖ పట్నం ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ పార్క్ 3వ ఈరోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ధర్నా శిబిరాన్ని విశాఖపట్నం అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎస్.పెద్దినాయుడు ప్రారంభించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రామకృష్ణా రావు మాట్లాడుతూ 117 జీవో ప్రకారం జిల్లాలో హేతుబద్ధీకరణలో సుమారు 1300 మంది ఎస్జీటీలు , 250 మంది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిగులుగా తేల్చారు. 6 నుంచి 8 తరగతి లకు ఒకే మాధ్యమాన్ని కొనసాగించడంతో ఉన్నత పాఠశాలలలో పాఠశాల సహాయోపాధ్యాయులు కూడా మిగులుగా గా గుర్తించబడ్డారు. ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.


జిల్లా అధ్యక్షులు కొటాన శ్రీనివాసు మాట్లాడుతూ కరోనాతో మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు వెంటనే జరపాలని ఆ కుటుంబానికి రావలసిన ఆర్థిక సౌలభ్యాలు వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులు పెట్టుకున్న పిఎఫ్ ఎపిజిఎల్ఐ సరెండర్ లీవ్ బిల్లులు సంవత్సర కాలంగా చెల్లించకపోవడం శోచనీయమని, ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్మును కూడా ఆ శాఖల ఖాతాల్లో లేకుండా చేస్తున్నారని, తక్షణ ఉపాధ్యాయుల అరియర్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు

ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా కార్యదర్శి ఎన్ విజయ శ్రీ, పెందుర్తి గాజువాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ గణపతి సిహెచ్ వెంకట్రావు బి సన్నిబాబు ఏఈకె ఈశ్వరరావు ప్రసంగించారు.

ధర్నా అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ వారికి మెమోరాండం సమర్పించడం జరిగింది

## ఆస్తిపన్ను, చెత్త పై యూజర్ ఛార్జీలను సవాల్ చేస్తూ

# హైకోర్టులో పిల్ దాఖలు చేసిన సిపిఎం కార్పొరేటర్ డా॥ బి.గంగారావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర బిజెపి ప్రభుత్వ షరతులకు లోబడి రాష్ట్ర వైఎస్ఆర్ ప్రభుత్వం ఆస్తిపన్ను అద్దె విలువ విధానం నుండి ఆస్తివిలువ విధానంనకు మార్చటంతో పాటు ప్రతి ఏడాది 15 శాతం ఆస్తిపన్ను పెంచేలా తీసుకొచ్చిన చట్ట సవరణను అలాగే దీనికి అనుగుణంగా విడుదల చేసిన 198 జీవోను ఛాలెంజ్ చేస్తూ సిపిఎంకి చెందిన 78వ వార్డు కార్పొరేటర్ డా॥బి.గంగారావు హైకోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (30239/2022)ను దాఖలు చేశారు. త్వరలో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు గార్లతో కూడిన బెంచ్ ఈ పిల్‌ను విచారించే అవకాశం ఉంది. ప్రముఖ హైకోర్టు న్యాయ వాది బొద్దులూరి శ్రీనివాసరావు ఈ కేసును వాదిస్తున్నారు.

ఆస్తి విలువ ఆధారంగా పెంచిన ఆస్తిపన్ను విధానాన్ని రద్దు చేయమని కోరటంతో పాటు చెత్తపై గృహాలకి నెలకి రు.120/-లు వ్యాపార, వాణిజ్య సంస్థలకు రు.150 నుండి 15 వేల వరకు వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలు రద్దు చేయాలని పిటీషన్‌లో కోరడం జరిగింది. గ్రంధాలయ సెస్ క్రింద వసూలు చేసి నిబంధనలకు విరుద్ధంగా జివిఎంసి వినియోగించుకున్న రూ.73 కోట్లును ప్రజలకు తిరిగి చెల్లించాలని మరియు చట్టాన్ని ధిక్కరించి అక్రమంగా వసూలు చేస్తున్న అనాథరైజ్డ్ కనస్ట్రక్షన్ పేర భవనాలపై 25 నుండి 150 శాతం అక్రమ పెనాల్టీలు విధించటాన్ని రద్దు చేయాలని పిల్‌లో కోరారు.

హైకోర్టులో కేసు విచారణలో ఉంది. కాబట్టి తక్షణం జివిఎంసిలో పెంచిన ఆస్తిపన్ను, చెత్తపై యూజర్ ఛార్జీలు, గ్రంధాలయ సెస్, భవనాలపై పెనాల్టీలు నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జివిఎంసి గౌరవ మేయర్‌ని డిమాండ్ చేస్తున్నాను.

# మహిళలకు చీరల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ లో సామాన్య కార్యకర్తగా చేరి పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసి అంచలంచెలుగా ఎమ్మెల్సీ గా ఎదిగిన నాయకుడు బుద్ధనాగ జగదీశ్వరరావు అని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేకే వి ఏ నారాయణ రావు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు జన్మ దినోత్సవం సందర్భంగా పట్టణ ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డేడ జోగి నాయుడు, ఎన్టీఆర్ ఫాన్స్ గౌరవాధ్యక్షుడు పాలిమేర నాయుడ్ను, పోలమర శెట్టి చందు మల్ల గణేష్, దొడ్డి జగదీష్, వానపల్లి కోటేశ్వరరావు దాడి వాసు నాయుడు కాండ్రేగుల సత్యనారాయణ(ఎస్ఎఫ్ఐ), కొణతాల బాబురావు, ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మద్యపాన నిషేధం ఎక్కడ ముఖ్యమంత్రి గారు!



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మాట తప్పను, మడమ తిప్పను అని ఊదరగొట్టి పదేపదే చెప్పిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మద్యపానం నిషేధం ఎక్కడ? అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా అధికార దాహం కోసం పాదయాత్ర చేసిన సందర్భంగా ఊరూరా తిరిగి బహిరంగ సమావేశాల్లో గొంతు చీల్చుకొని చెప్పిన మద్యపానం నిషేధం మాట గుర్తుందా ముఖ్యమంత్రి గారూ అని గంటా నూకరాజు ప్రశ్నించారు. మాట తప్పను, మడమ తిప్పను అని పదే పదే సార్లు చెప్పిన మాట, రాష్ట్రంలో ఉండే ఆడపడుచులకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానం మరచిపోయి మహిళను మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే చెల్లుతుందని అడిగారు. మద్యపానం నిషేధం మాట పక్కనపెట్టి, నేడు మద్యం అమ్మకపోతే ప్రభుత్వమే నడవదు అనే పరిస్థితికి తీసుకొని వచ్చారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని పనికిమాలిన బ్రాండ్లను ఈ రాష్ట్రంలో ప్రవేశ పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే కాకుండా, జీవిత కాలం తీవ్రమైన రోగాలతో బాధపడటం మందుబాబుల వంతయిందని అన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడవలసిన ప్రభుత్వమే రాష్ట్రంలో కమీషన్లకు, డబ్బులకు కక్కుర్తిపడి జె బ్రాండ్లను ప్రవేశపెట్టిన గొప్ప చరిత్ర జగన్ రెడ్డికే దక్కుతుందని గంటా నూకరాజు అన్నారు. మద్యపానం నిషేధం దేవుడెరుగు, ప్రజల బలహీనతను ఆశరాగా తీసుకొని ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నారని గంటా నూకరాజు దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉండే ఆడపడుచులకు ఇచ్చిన మాట గుర్తు తెచ్చుకొని దాని అమలుకోసం ఆవిధంగా అడుగులు వేయాలని గంటా నూకరాజు ప్రభుత్వానికి సూచించారు.

# టెట్ అభ్యర్థులకు మన రాష్ట్రం లోనే పరీక్షలు నిర్వహించాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సీతారామరాజు జిల్లా పాడేరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ) పరిక్షా కేంద్రాలను మన రాష్ట్రం లోనే నిర్వహించాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,టెట్ పరిక్షా కేంద్రాలను అభ్యర్థుల మన రాష్ట్రం లో కాకుండా వేరే రాష్ట్రం లో కేటాయించటం వల్ల గిరిజన ప్రాంతం లోని అభ్యర్థులు ఆర్థికంగా ఇబ్బందులు ఏదుర్కొనే పరిస్థితి ఉందన్నారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చి నిరుద్యోగ యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, దానిని కప్పి పుచ్చుకునేందుకు కంటి తుడుపు చర్యగా డి.ఎస్సి అతి తక్కువ పోస్టులతో ప్రకటించి,ఆన్లైన్ లో రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి రాష్ట్ర ఖజానాకు ఆర్థిక వనరులు గా ఉపయోగించుకుందని,రాష్ట్రం నుంచి టెట్ రాసే విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యం ఉండేలాగా మన రాష్ట్రం లోనే పరీక్ష కేంద్రాలు నిర్వహించడం కోసం ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు,ఇతర రాష్ట్రాల్లో పరిక్షా కేంద్రలు పెట్టటం వలన అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని,నిరుద్యోగ యువత తో ఇలాంటి ఆటలు ఆడటం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు,కావున సంబంధిత ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం టెట్ అభ్యర్థులకు వారి జిల్లా లోని పరిక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి యువత కు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.పేపర్ 1, పేపర్ 2 పరీక్షలు వేరు వేరు రోజులు నిర్వహించేలా అధికారులు ఏర్పాటు చెయ్యలనీ కోరారు, ఈ కార్యక్రమం లో టెట్ అభ్యర్థులు లకే సత్యనారాయణ పాత్రుడు,సుబ్రహ్మణ్యం,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

# 30న అనకాపల్లిలో 'ఉన్నత విద్య-పరిశోధనలు-ఉపాధి'పై సదస్సు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ గ్రంథాలయం ఆధ్వర్యంలో 'ఉన్నత విద్య- పరిశోధనలు-ఉపాధి' అంశంపై ఈనెల 30 తేదీన సాయంత్రం 4 గంటలకు అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో అవగాహన సదస్సు జరగనున్నదని గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా సవీత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సస్ (డీమ్డ్ యూనివర్సిటీ) వైస్ ఛాన్సలర్ ప్రొఫసర్ చదరం శివాజీ హజరవుతారని ఆయన చెప్పారు. సదస్సుకు యువత, విద్యార్థులు, ఉన్నత విద్యను అభ్యసించాలను కుంటున్న ఔత్సాహకులు హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యా విషయాలపై చర్చ కూడా జరుగుతుందని సదస్సును సద్వినియోగం చేసుకోవాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. అవగాహన సదస్సుకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా గ్రంథాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ప్రోగ్రాం కన్వీనర్ మళ్ల బాపునాయుడు 92471 87355, 9247166511 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే.. వర్షాకాలంలో ఇవి తినొద్దు



పేలవమైన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా ఈ రోజుల్లో ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయి. వీటి కారణంగా వచ్చే సమస్యల్లో శరీరంలో యూరిక్ యాసిడ్ పెరుగుదల ఒకటి. శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదు మించితే కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, చేతుల వేళ్లు వాపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. యూరిక్ యాసిడ్ సమస్యను సకాలంలో తగ్గించకపోతే.. కిడ్నీ, లివర్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అంతే కాకుండా గుండె సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడే వ్యక్తులు తమ ఆహార విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంటున్నారు.

మనం తీసుకునే ఆహార పదార్థాల్లోని 'ప్యూరిన్' అనే రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు.. యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది ఎప్పటికప్పుడు యూరిన్ ద్వారా బయటకు వెళ్తుంది. ఒకవేళ విసర్జన సరిగా జరగకపోతే.. యూరిక్ యాసిడ్ రక్తంలోనే నిలిచిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. దీనినే 'హైపర్ యూరిసిమియా' అంటారు.

వర్షాకాలంలో కొన్ని కూరగాయలు డైట్‌లో తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయని ఫిట‌నెస్ గురు, ఆరోగ్య నిపుణుడు మిక్కీ మెహతా అన్నారు. వర్షాకాలంలో యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని మిక్కీ మెహతా సూచిస్తున్నారు.

**బీన్స్..** బీన్స్ తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చాలామందికి తెలుసు. కానీ, యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు బీన్స్ తినకూడదని మిక్కీ మెహతా సూచిస్తున్నారు. బీన్స్ శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్యను పెంచుతాయి. కాబట్టి ఈ సమస్యతో బాధపడేవారు బీన్స్ తినకూడదు. బీన్స్ తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయి పెరగడమే కాకుండా శరీరంలో మంట కూడా ఏర్పడుతుంది.

**బఠాణీ..** ఎండిన బఠాణీలలో ప్యూరిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచుతాయి. మీకు యూరిక్ యాసిడ్ సమస్య ఇప్పటికే ఎక్కువగా ఉంటే.. బఠాణీలు తినవద్దు. ఇవి తింటే.. మీ సమస్య ఇంకా పెరుగుతుంది.

**వంకాయ..** వంకాయలో ప్యూరిన్ పుష్కలంగా ఉంటుంది. వంకాయ తింటే.. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి మరింత పెరుగుతుంది. దీనివల్ల శరీరంలో మంట కూడా ఏర్పడుతుంది. దీనితో పాటు, ముఖం మీద దద్దుర్లు, దురద సమస్య కూడా రావచ్చు. యూరిక్ యాసిడ్‌తో బాధపడేవారు బెండకాయలకు దూరంగా ఉండాలి.

**పాలకూర..** యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు పాలకూరకు దూరంగా ఉండాలి. పాలకూరలో ప్రొటీన్, ప్యూరిన్ ఎక్కువగా ఉంటుంది. వీటి వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయి.

**చామదుంప..** మీకు గౌట్ సమస్య ఉంటే.. చామదుంప తినకూడదు. చామదుంప తినడం వల్ల కీళ్ల నొప్పులు, శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయులు పెరుగుతాయి.

# వర్షాకాలంలో పసుపు ఇలా తీసుకుంటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది..!



వర్షాకాలం వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. వర్షపు జల్లులు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. వర్షాకాలం చిరుజల్లులతో పాటు.. వ్యాధులనూ తనతో తీసుకొస్తుంది. తరచూ కురిసే జల్లులతో వాతావరణం తడిగా ఉంటుంది. వైరల్ ఫీవర్లు, ఇన్‌ఫెక్షన్లు, తరచూ జలుబు, దగ్గు వంటి సమస్యలు ఇబ్బంది పెడుతూ ఉంటాయి. వాతవరణంలో మార్పుల కారణంగా.. వర్షాకాలంలో రోగనిరోధక శక్తి కూడా తగుతుందని, దీని వల్ల కూడా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడానికి రోగనిరోధక శక్తి పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో పసుపు ఎఫెక్టివ్‌గా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పసుపులో విటమిన్లు, మినరల్స్, మాంగనీస్, ఐరన్, ఫైబర్, విటమిన్ బి6, కాపర్, పొటాషియం ఉంటాయి. పసుపులో యాంటీసెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీఫంగల్ వంటి ఎన్నో గుణాలు ఉన్నాయి. జలుబు, ఫ్లూ వంటి సమస్యలను దూరం చేస్తుంది. పసుపులోని ఔషద గుణాలు పొందడానికి అనేక మార్గాల్లో పసుపును ఉపయోగించవచ్చని డిటాక్స్‌ప్రి డైరెక్టర్, డైటీషియన్ ప్రియాంషి భట్నాగర్ అన్నారు.

**తులసి, పసుపు టీ..** తులసి, పసుపు టీ మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఈ టీ వర్షాకాలంలో ఔషదంలా పని చేస్తుంది. తులసి, పసుపులో ఔషదాలు మెండుగా ఉంటాయి. వర్షాకాలంలో పసుపు , తులసి, కషాయాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా జలుబు, గొంతు సమస్యను అధిగమించడానికి సహాయపడతాయి.


**పసుపు టీ..** ఓ గిన్నెలో పోసి రెండు కప్పుల నీళ్లు పోసి వేడి చెయ్యాలి. అందులో చిటికెడు పసుపు వేసి బాగా మరగనివ్వాలి. ఆ తర్వాత కాసింత టీ పొడి వేసి చిన్నమంటపై ఉడికించాలి. ఈ మిశ్రమాన్ని వడగట్టి.. అందులో కొద్దిగా మిరియాల పొడి, నిమ్మరసం, చెంచాడు తేనె వేసి కలపాలి. ఇదే పసుపు టీ. పసుపు టీ తాగితే జీర్ణక్రియ మెరుగవుతుంది. అధికబరువు సమస్య నుంచి కూడా బయటపడవచ్చు.

**నిమ్మకాయ, పసుపు టీ..** టీ లవర్స్‌కు నిమ్మకాయ, పసుపు టీ బెస్ట్ ఆప్షన్. నిమ్మకాయ, పసుపు టీ చాలా ఈజీ తయారు చేసుకోవచ్చు. వర్షాకాలంలో వ్యాధులు రాకుండా, ఈ టీ రక్షిస్తుంది. నిమ్మకాయలో ఉండే విటమిన్ సీ రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.

**పసుపు పాలు..** పసుపు పాలనే.. గోల్డెన్ మిల్క్ అంటారు. దగ్గు, జలుబు, గొంతునొప్పి లాంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు గ్లాసుడు గోల్డెన్ మిల్క్ తీసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. గ్లాసుడు పాలను స్టవ్ మీద పెట్టి చెంచాడు పసుపు, చెంచాడు తేనె, కొద్దిగా నెయ్యి, చిటికెడు మిరియాల పొడి వేసి బాగా కలిపి తక్కువ మంట మీద కాసేపు మరగనివ్వాలి. ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గుతో బాధపడుతున్నప్పుడు పసుపును తీసుకోవడం వల్ల నొప్పులు తగ్గడమే కాకుండా రోగనిరోధక శక్తీ పెరుగుతుంది. దీంట్లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మంట, వాపులను నిరోధిస్తాయి.

**పుదీనా, పసుపు చట్నీ..** వర్షాకాలంలో మీ డైట్‌లో పసుపు చేర్చుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. పుదీనా, పసుపు చట్నీ మీ ఆహారంలో చేర్చుకుంటే మంచిది. ఈ చట్నీని రోటీలు, పరాటాలు, అన్నం తింటే టేస్టీగా ఉంటుంది.

# గురక, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నవారు పండ్లు తినవచ్చా?... ఎలాంటి పండ్లు తినవచ్చు?...



ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు పండ్లు తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పండ్లలో సాధారణంగా పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో కేలరీలు చాలా తక్కువ. అందువల్ల, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల రోజువారీ ఆహారంలో ఈ పోషకమైన పండ్లను చేర్చడం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాద సమస్యలు తగ్గుతాయి.

ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నవారు ఆకలి మరియు శక్తి కోల్పోవడం వల్ల ఎక్కువగా బాధపడతారు. అందువల్ల, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులు తమ ఆహారంలో వివిధ రకాల పండ్లను చేర్చుకోవడం చాలా ముఖ్యం.

ఇది ఎలా సహాయపడుతుంది? ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు పండ్లు ఎలా సహాయపడతాయి? పండ్లు ఊపిరితిత్తుల పనితీరును, ప్రధానంగా శ్వాస సంబంధిత విధులను సరిచేయడానికి అనువైన శక్తిని పెంచడం ద్వారా చాలా వరకు సహాయపడతాయి. శ్వాసకోశ పనితీరులో అవరోధం, అంటే, ఆక్సిజన్ తీసుకోవడం మరియు కార్బన్ డయాక్సైడ్ను పీల్చడం వంటి పనిలో అవరోధం, ఊపిరితిత్తుల క్యాన్సర్తో బాధపడుతున్న వ్యక్తుల పరిస్థితిని మరింత దిగజార్చుతుంది.

ఎలా నివారించాలి? పండ్లు అధికంగా ఉండే ఆహారం అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పండ్లలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, బయోలాజికల్ యాక్టివ్ ఫైటోకెమికల్స్ మొదలైనవి పుష్కలంగా ఉంటాయి, ఇవి వివిధ ఆరోగ్య సమస్యలను నివారిస్తాయి.

మీరు ఏ పండు తినవచ్చు? అమెరికన్ థొరాసిక్ సొసైటీ ప్రకారం, టొమాటోలు మరియు యాపిల్స్‌లో అధికంగా ఉండే ఆహారం శ్వాసకోశ రుగ్మతలకు రక్షణగా ఉంటుంది. మీ ఆహారంలో ఆపిల్‌లను వారానికి ఐదు సార్లు మరియు టొమాటోలను వారానికి మూడు సార్లు కంటే ఎక్కువగా చేర్చడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఏదైనా పరిమాణం ఒకరి వయస్సు, లింగం, కేలరీల తీసుకోవడం మరియు కార్యాచరణ స్థాయి ఆధారంగా పండ్లు తీసుకోవడం సిఫార్సు చేయబడింది. ఉదాహరణకు, ఎవరైనా 2000 కేలరీల ఆహారం తీసుకుంటే రోజుకు నాలుగు సేర్విన్స్ లేదా రెండు కప్పుల పండ్లను తినవచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నవారు చక్కెర పండ్ల రసాలను నివారించాలని మరియు బదులుగా అధిక ఫైబర్ కలిగిన పండ్లు మరియు మొత్తం పండ్లను తీసుకోవాలని సలహా ఇస్తారు.

సలాడ్ మీరు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవాలనుకుంటే లేదా సమతుల్య ఆహారం ద్వారా మీ ఆరోగ్యాన్ని పెంచుకోవాలనుకుంటే, పండ్లు మీ ఆహారంలో భాగంగా ఉండాలి. ఎవరైనా తమ ఆహారంలో పండ్లను చేర్చుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పండ్లను సలాడ్ లేదా డెజర్ట్‌తో మొత్తంగా తీసుకోవచ్చు.

అనాస పండు ఆపిల్ మరియు టొమాటో కాకుండా, పైనాపిల్ కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పోరాడడంలో సహాయపడుతుంది. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ క్యాన్సర్‌లో ప్రచురించిన నివేదిక ప్రకారం, ప్రతి 100 గ్రాముల పైనాపిల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని 10 శాతం తగ్గిస్తుంది. పాకిస్తాన్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లోని ఒక నివేదికలో, పైనాపిల్స్‌లో బ్రోమెలైన్ అనే ప్రత్యేకమైన యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్ ఉంటుంది, ఇది క్యాన్సర్-ప్రోత్సహించే కణాల పెరుగుదలను అడ్డుకుంటుంది.

నట్స్ పండ్లలో విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని పెంచుతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నవారు ప్రతిరోజూ వివిధ రకాల పండ్లను తీసుకోవడం ద్వారా వారి వ్యాధి నివారణలో భారీ వ్యత్యాసాన్ని అనుభవించవచ్చు మరియు క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. ఇది కాకుండా, మీ రోజువారీ ఆహారంలో గింజలను చేర్చుకోవడం ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను నివారిస్తుంది. డాక్టర్లు సూచించిన జీవనశైలిలో మార్పులను అనుసరించడం ద్వారా వ్యాధి నుండి త్వరగా బయటపడవచ్చు మరియు సంతోషంగా జీవించవచ్చు.

# ఈ కుర్మా చపాతీలకే కాదు పూరీ, దోసె, ఇడ్లీకి కూడా అద్భుతం



చాలా ఇళ్లలో ఇది రాత్రి షబ్బత్. ఈ రాత్రి మీ ఇంట్లో షబ్బత్ చేయాలని ఆలోచిస్తున్నారా? దానితో ఏ సైడ్ డిష్ బాగుంటుంది అని ఆలోచిస్తున్నారా? అయితే మీ ఇంట్లో కూరగాయలు లేవా? అప్పుడు చపాతీలో అద్భుతమైన సైడ్ డిష్ ఉంటుంది. అది సాదా కుర్మా రిసిపి.

ఈ కుర్మా తయారు చేయడం చాలా సులభం. మరియు ఇంట్లో ప్రతి ఒక్కరూ తినడానికి ఇష్టపడతారు. ఆ సాదా కుర్మా కోసం రెసిపీ క్రింద ఉంది. చదివి, తయారు చేసి, రుచి చూసి ఎలా ఉందో మాతో పంచుకోండి. ప్రధానంగా ఈ కుర్మా చపాతీలకే కాదు పూరీ, దోసె, ఇడ్లీకి కూడా అద్భుతంగా ఉంటుంది.

క్యారెట్, బీన్స్, బంగాళదుంపలు వంటి కూరగాయలు కావాలనుకుంటే కింద ఇచ్చిన కుర్మాలో కూడా చేర్చుకోవచ్చు.

**అవసరమైనవి:** ఉల్లిపాయలు - 2 (తరిగినవి), బెల్లం పొడి - 1 టేబుల్ స్పూన్, గరం మసాలా - 1/2 tsp, పచ్చిమిర్చి - 2, దాల్చిన చెక్క - 1, లవంగాలు - 2, ఏలకులు - 1, బిర్యానీ ఆకులు - 1, నూనె - 1 టేబుల్ స్పూన్, ఉప్పు - కావలసిన పరిమాణం.

రెసిపీ తయారీ విధానం: ముందుగా స్టవ్ మీద కడాయి పెట్టి నూనె పోసి వేడి అయ్యాక చెక్క, లవంగాలు, యాలకులు, బిర్యానీ ఆకులు వేయాలి.

తర్వాత పచ్చిమిర్చి మొత్తం బ్రౌన్ గా అయ్యేవరకు వేయించాలి.

తర్వాత ఉల్లిపాయలు వేసి కాసేపు వేయించి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి.

తర్వాత టొమాటోలు వేసి కాస్త ఉప్పు చల్లి మెత్తగా వేయించాలి. టొమాటోలు ఉడికిన సమయానికి గ్రైండ్ చేయడానికి ఇచ్చిన పదార్థాలను మిక్సీలో వేసి కొద్దిగా నీళ్లు పోసి మెత్తగా ఉంచాలి.

టొమాటోలు బాగా వేగిన తర్వాత కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి 1 నిమిషం వేయించి, కొన్ని నీళ్లు పోసి మరిగించాలి.

ఆ తరవాత రుబ్బిన కొబ్బరి ముద్ద వేసి, కావల్సినంత నీళ్లు పోసి ఉప్పు వేసి 10 నిమిషాలు మరిగిస్తే రుచికరమైన ప్లెయిన్ కుర్మా రెసిపి.

# చేమ దుంపలు తింటే ఇన్ని వ్యాధులు దూరమవుతాయా ?



చేమ దుంపలు ఆరోగ్యానికి చాలా మంచివి. దీనిని తినడం అంటే అనేక రకాల వ్యాధులు దూరమవుతాయి. ఈ దుంపలలో ఫైబర్ మరియు రెసిస్టెంట్ స్టార్చ్ సమృద్ధిగా ఉంటాయి. అంతేకాకుండా వీటిలో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో ఏ వ్యాధులు అంత తొందరగా దరిచేరవు. గుండె ఆరోగ్యంగా ఉండటంలో ఇది చాలా బాగా పనిచేస్తుంది. దీని తినడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.

**చేమ దుంపలు ప్రయోజనాలు**

1. గుండె జబ్బులు మరియు క్యాన్సర్ కు చెక్

చేమ దుంపలను ఇంగ్లీషులో అర్బీ లేదా టారో రూట్ అంటారు. ఈ దుంప పోషకాల గని. ఇందులో ఉండే పాలీఫైనాల్స్ అని పిలువబడే మొక్కల ఆధారిత సమ్మేళనాలు క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేస్తాయి. అంతేకాకుండా దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె జబ్బులను కూడా అరికట్టవచ్చు.

2. బ్లడ్ షుగర్ అదుపులో..

టారో రూట్లో స్టార్చ్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇందులో రెండు రకాల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి రక్తంలోని చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో సహాయపడతాయి.

3. రోగనిరోధక శక్తి పెంచుతుంది

పోషకాలు పుష్కలంగా ఉండే చేమదుంపను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంద. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

4. బరువు తగ్గించడంలో ఎఫెక్టివ్

టారో రూట్ బరువును తగ్గించడంలో కూడా అద్భుతంగా పనిచేస్తుంది. అర్బీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఆహారంలో చేమదుంపలను చేర్చుకోండి.

5. ఉదర సంబంధిత వ్యాధులకు చెక్

అర్బీలో చాలా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగ్గా ఉంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. దీంతో పాటు గ్యాస్, మలబద్ధకం, విరేచనాల వంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

6. కంటి చూపు మెరుగు

చేమ దుంప కంటిచూపుకు కూడా చాలా బాగా పనిచేస్తుంది. ఇందులో విటమిన్ ఎ, సితోపాటు యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

# మీ జుట్టు చుండ్రులేకుండా పొడవుగా, నల్లగా మరియు ఒత్తుగా ఉండటానికి నిమ్మరసాన్ని ఇలా ఉపయోగించండి!



జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ ఉండే పెద్ద సమస్య. జుట్టు కోసం వివిధ సహజ నివారణలలో, నిమ్మరసం జుట్టు రాలడాన్ని నిరోధించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి ఒక సహజ మార్గం అని మీకు తెలుసా? అవును. నిమ్మరసంలో విటమిన్ ఎ మరియు బి, ఫాస్ఫరస్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. నిమ్మరసాన్ని జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు ఆరోగ్యంగా, మెరుస్తూ, దృఢంగా మారుతుంది. జుట్టు మీద నిమ్మరసం అప్లై చేయడానికి మీరు చాలా సులభమైన మరియు సాధారణంగా ఉపయోగించే మార్గాలను అనుసరించవచ్చు.

కొన్ని చుక్కల నిమ్మరసంతో గోరువెచ్చని జుట్టు నూనెతో తలకు మసాజ్ చేయండి. జుట్టు రాలడం మరియు చుండ్రు సమస్యకు ఇది సహజ చికిత్స. డైరెక్ట్ పరికరం జుట్టు మూలాలను బలోపేతం చేయడంలో మరియు చుండ్రును తొలగించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఒక నెలలో ఫలితాలు చూడవచ్చు. జుట్టు కోసం నిమ్మరసాన్ని ఉపయోగించేందుకు ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి.

**మార్గం 1 :** 1 కప్పు గోరువెచ్చని నీటిలో 1 గుడ్డు, 5 టేబుల్ స్పూన్ల హెన్నా మిశ్రమాన్ని కలపండి. తాజాగా పిండిన సగం నిమ్మరసం వేసి ఈ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. స్కాల్ప్ పొడిగా మారే వరకు 2 గంటల పాటు అలాగే ఉంచి, కొద్దిగా షాంపూతో జుట్టును బాగా కడగాలి. జుట్టు పెరుగుదలకు ఇది బెస్ట్ నేచురల్ హోం రెమెడీ.

**మార్గం 2 :** నిమ్మరసం మరియు కొబ్బరి నీళ్లను సమాన పరిమాణంలో మిక్స్ చేసి మీ తలకు పట్టించాలి. 30 నిమిషాలు అలాగే ఉంచండి మరియు మీ జుట్టును షాంపూతో బాగా కడగాలి. జుట్టు రాలడానికి ఇది సహజమైన చికిత్స. ఇది జుట్టును మెరిసేలా మరియు ఒత్తుగా మార్చడంలో కూడా సహాయపడుతుంది.

**మార్గం 3 :** నిమ్మరసం మీ చర్మం మరియు జుట్టుకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నిమ్మరసం మీ జుట్టును కాంతివంతం చేస్తుంది. మీ జుట్టును సూర్యరశ్మికి బహిర్గతం చేసే ముందు, మీ జుట్టుకు కొద్దిగా నిమ్మరసంతో పాటు కొంత మాయిశ్చరైజర్‌ను అప్లై చేయండి. జుట్టు రంగును తొలగించడానికి ఇది సహజమైన పద్ధతి.

**మార్గం 4 :** లెమన్ హెయిర్ స్ప్రేని ఏ రకమైన జుట్టుకైనా ఉపయోగించవచ్చు. నిమ్మకాయను ముక్కలుగా కట్ చేసి ఒక గిన్నెలో ఉంచండి. సగం నీరు ఆవిరైపోయే వరకు 15 నిమిషాలు ఉడకబెట్టండి. దీని తరువాత, ద్రవాన్ని వడగట్టాలి మరియు ముఖ్యమైన నూనెను జోడించండి. మీరు దీన్ని స్ప్రే బాటిల్‌లో నిల్వ చేసి ఒక వారం పాటు ఉంచవచ్చు.

**మార్గం 5 :** ఆరోగ్యకరమైన పెరుగుదల కోసం సహజమైన షాంపూని తయారు చేయడానికి నిమ్మకాయను ఉపయోగించవచ్చు. కొన్ని చిన్న సబ్బు ముక్కలను గోరువెచ్చని నీటిలో అది కరిగే వరకు నానబెట్టండి. ఆలివ్ ఆయిల్ మరియు కొన్ని చుక్కల నిమ్మరసం మిక్స్ చేసి షాంపూలా వాడండి. షాంపూని ఎక్కువసేపు ఉంచడానికి, ఒక వారం లాగా, రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయండి.

నిమ్మరసం జుట్టును బలపరుస్తుందా? నిమ్మకాయలో జుట్టు మూలాలను బలపరిచే మరియు కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే అనేక పోషకాలు ఉన్నాయి. సహజంగా ఆమ్ల నిమ్మరసం స్కాల్ప్ మరియు జుట్టు మూలాలను లోతుగా శుభ్రపరుస్తుంది. ఆరోగ్యకరమైన pH స్థాయిలను పునరుద్ధరిస్తుంది మరియు మేకప్, నూనెలు మరియు మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది.

# వసతి గృహ విద్యార్థులను స్క్రీనింగ్ చేయాలి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** వసతి గృహ విద్యార్థులను ప్రతి రోజూ స్క్రీనింగ్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి.ఎం.హెచ్. ఓ) డా.బి.జగన్నాథ రావు వైద్యులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో జిల్లా ఆసుపత్రి సమావేశ మందిరంలో డి.ఎం.హెచ్.ఓ సమీక్షించారు. వర్షాకాలం ప్రారంభం అయిందని, వైద్య యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, అతిసార వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎటువంటి సమయంలోను ఒక్క మరణం కూడా సంభవించరాదని డి.ఎం.హెచ్.ఓ స్పష్టం చేశారు. రానున్న మూడు నెలలు కీలకమని ప్రతి వైద్య అధికారి గుర్తించాలని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్య పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న పరిస్థితులను సైతం అధ్యయనం చేసి ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. కష్టకాలంలో మంచి వైద్య సేవలు అందించినపుడు ప్రజల హృదయాలలో నిలుస్తారని, అంతకంటే ఎక్కువగా ఆత్మసంతృప్తి పొందుతారని ఉద్బోధించారు. దోమల నివారణకు నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి గృహానికి పిచికారి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి సచివాలయం పరిధిలో ఏంటీ లార్వా



ఆపరేషన్ నిర్వహించాలని ఆయన చెప్పారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో కనీసం 6 నుండి 8 సార్లు పిచికారి చేయాలని, ఇందుకు సంబంధించిన రసాయనాలు సరఫరా చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం నీటి నిల్వ చేసే పాత్రలను శుభ్రం చేయడమే కాకుండా పూర్తిగా ఆరవేయాలని (డ్రై డే) దీనిపై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఒక పర్యవేక్షకునికి ఒక వసతి గృహాన్ని అప్పగించాలని ఆయన అన్నారు. సీజన్ కు తగిన విధంగా అన్ని మందులు సిద్ధంగా ఉంచాలని అన్నారు. మాతృ, శిశు మరణాలు సంభవించరాదని ఆయన పేర్కొన్నారు. గర్భం దాల్చిన సమయం నుండే వారి ఆరోగ్య పరిరక్షణ బాధ్యత ఆశాలు, సి.హెచ్.డబ్ల్యూ లకు అప్పగించాలని స్పష్టం చేశారు. పౌష్టికాహారం తీసుకోవాలని అందుకు అంగన్వాడీ కేంద్రాలతో సమన్వయం చేయాలని ఆయన ఆదేశించారు. ఐరన్ ఫోలిక్ ఆసిడ్, కాల్షియం మాత్రలు, టిటి ఇంజెక్షన్లు అందించాలని ఆయన స్పష్టం చేశారు. వర్షాలు కురిసే వేళ ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరం మేరకు గర్భిణీ వసతి గృహాలకు, ఆసుపత్రులకు తరలించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ప్రసవం ఆసుపత్రిలోనే జరగాలని ఆయన ఆదేశించారు. ప్రజల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ పద్ధతుల పట్ల తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటికీ పలు ప్రాంతాల నుండి రెండు కంటే ఎక్కువ సార్లు గర్భం దాల్చి ప్రసవాలకు రావడాన్ని ప్రస్తుతించారు. గర్భిణీలలో ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు చెందిన వారిలో హీమోగ్లోబిన్ తక్కువగా ఉంటున్న పరిస్థితులు ఉన్నాయని, ప్రసావాల సమయంలో ప్రమాదకర పరిస్థితికి కారణం అవుతుందని గుర్తించాలని ఆయన అన్నారు. పి.హెచ్.సి పరిధిలో ఉప ఆరోగ్య కేంద్రాలు, వెల్ నెస్ కేంద్రాలను బలోపితం చేసి అనారోగ్యకర ధోరణులను అరికట్టాలని ఆయన స్పష్టం చేశారు. కోవిడ్ బూస్టర్ డోస్ ను అర్హులైన అందరికీ వేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. వైద్య శాఖ సూచనల మేరకు ప్రతి అంశాన్ని నిర్దేశిత యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ (కుటుంబ వైద్యుడు) అంశంపై కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ సి.దుర్గా కళ్యాణి, జిల్లా క్షయ నివారణ అధికారి సి.హెచ్. విజయ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్మోహన్, ఆర్.బి.ఎస్.కే ప్రోగ్రాం అధికారి పి.అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతక డెంగ్యూ జ్వరాలను అరికట్టండి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో విజృంభిస్తున్న ప్రాణాంతక డెంగ్యూ జ్వరాల అదుపుకు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసిన ఆ పార్టీ జిల్లా నాయకులు చెందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ, వంగల దాలి నాయుడు, బంటు శిరీస్, నెయ్యిగాపుల సురేష్, మానేపల్లి ప్రవీణ్, గంగిరెడ్ల జగదీష్, వంగలపూడి నాని, సిరిపురపు గౌరీ శంకర్, పైలా శ్రీనివాసరావు, వీర మహిళ పైలా లక్ష్మి, తదితరులు కలిసి పార్వతిపురం మున్సిపాలిటీ తో పాటు పార్వతీపురం మన్యం జిల్లాను ప్రస్తుతం వణికిస్తున్న జ్వరాల పరిస్థితి పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలోని జగన్నాధపురం, రామాపురం కాలనీ, రెల్లి వీధి, కొత్తవలస, బెలగాం, పట్టణం తదితర ప్రాంతాల్లో జ్వరాల తీవ్రత అధికంగా ప్రజల్ని పీడిస్తున్నాయన్నారు. పార్వతీపురం పట్టణంలో ఒక భాగమైన అడ్డాపుశీల పంచాయితీ బంటువాని వలస గ్రామంలో గత 20 రోజులుగా డెంగీ జ్వరాలు నమోదు ప్రజలని భయభ్రాంతులకు గురి



చేస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా ఆ గ్రామానికి చెందిన అంబటి సుజాత, మరడాన అన్నపూర్ణమ్మ, కర్రీ సావిత్రమ్మ తదితరులు డెంగ్యూ జ్వరాలతో ప్రాణాపాస్థితిలో ప్రస్తుతం విశాఖ, శ్రీకాకుళం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. దీనికి అంతటికి కారణం మున్సిపాలిటీలో, జిల్లాలోని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడం, యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాన్ని చేయకపోవడం, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ తదితర కార్యక్రమాలు చేయకపోవటమే అన్నారు. అలాగే పట్టణ మెయిన్ రోడ్డులో వరహాల గడ్డతోపాటు మురుగు కాలువల్లో కూడికలు తొలగించాలన్నారు. కుళాయిల్లో వస్తున్న బురద నీటి వలన దగ్గు, జలుబు, గొంతు మంట, టైఫాయిడ్, ఖర్చుకామెర్లు తదితర రోగాలతో ప్రజలు బాధలు పడుతున్నారన్నారు. ఇదిలా ఉండగా మున్సిపాలిటీలో ఉన్న 30 మురికివాడల్లో జ్వరాల తీవ్రత అధికంగా ఉందని మలేరియా, డెంగ్యూ జ్వరాలు కూడా నమోదు అవుతున్నాయని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో డెంగీ జ్వరాలకు చికిత్స చేయాలన్నారు. పేదలకు ఈ జ్వరాలు వస్తే లక్షల్లో ఖర్చు భరించలేని దుస్థితి అన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ తక్షణమే దీనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. జగన్నాథరావును కలిసి జ్వరాలు అదుపు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తమ ఆరోగ్య సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, మిగతా శాఖలతో కోఆర్డినేషన్ చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన జనసేన పార్టీ నాయకులు కర్రక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్‌ను రద్దు చేయాలి

**శ్రీకాకుళం :** ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి దాసరి రామ్మోహన్రావు పేర్కొన్నారు. ఆయన ఈరోజు ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న ఏపీటీఎఫ్ ధర్నా ఆరవ రోజు ప్రారంభించి మాట్లాడారు. అన్ని పాఠశాలలలో తెలుగు ఆంగ్ల మాధ్యమాలు కొనసాగించాలనిప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు జీవో నెంబర్ 117 లోని అసంబద్ధ విధానాలను తొలగించాలని,మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనాన్ని రద్దు చేయాలని ఏపీటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జరుగుతున్న 100 రోజుల ఉద్యమ కార్యక్రమం లో భాగంగా నేడు శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ ముందు జరుగుతున్న ధర్నాలో ఏపీటీఎఫ్ శ్రేణులు విస్తృతంగా పాల్గొన్నాయి. మెలియాపుట్టి, కంచిలి, లావేరు, రణస్థలం మండలాల కార్యకర్తలు ఈరోజు ధర్నా శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ బొంతు అప్పలనాయుడు శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ-రాష్ట్రంలో విద్యారంగాన్ని సంక్షోభంలో నెట్టేసిన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఉపాధ్యాయుడు ఉద్యమించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేసే జీవో 117 ను తక్షణమే రద్దు చేయాలని, మూడు నాలుగు ఐదు తరగతులను హై స్కూల్లో విలీనం చేసే ప్రక్రియను నిలుపుదల చేయాలని, శాస్త్రీయ విద్యా విధానానికి బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు కే రాజారావు మాట్లాడుతూ.సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలనీ కోరారు. . ప్రభుత్వ, పంచాయితీరాజ్, మునిసిపల్, గురుకుల పాఠశాలలలో తెలుగు, అంగ్లమాధ్యమాలను రెండింటినీ కొనసాగించాలనీ,11వ పి.ఆర్.సిలో ఫిట్మెంట్ను 27%కి తగ్గకుండా మంజూరు చేయాలనీ, ఏపీటిఎఫ్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బి ఢిల్లేశ్వర్ రావు, పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలనీ, కరోనాతో మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలనీ, ప్రావిడెంట్ ఫండ్, ఏ.పి.జి.ఎల్.ఐ. డి.ఎ బకాయిలు, సంపాదిత సెలవు, మెడికల్ రీయింబర్స్మెంట్, గత కాలపు ఎరియర్లు మొదలైన వాటిని వెంటనే చెల్లించాలనీ,మునిసిపల్ ఉపాధ్యాయులకు పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలనీ. ప్రధానోపాధ్యాయులకు,డి.డి.ఓ అధికారాలను ఇవ్వాలి. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలనీ ఐ.టి.డి.ఎ పండిట్ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలనీ. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలనీ,పేర్కొన్నారు. మళ్లీ పుట్టి మండల శాఖ అధ్యక్షులు టి కామేశ్వరరావు మాట్లాడుతూ నేడు విద్యారంగ సంక్షోభ పరిస్థితులను ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన చేసుకుని సంక్షోభము నుండి బయటపడడానికి ఎపిటిఎఫ్ చేస్తున్న ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, మున్సిపల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకు డిడిఓ అధికారాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల సొసైటీలు, మోడల్ స్కూల్స్, కె.జి.బి.విలలో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానాలను రద్దుచేయాలనీ. అన్ని సొసైటీలను విద్యాశాఖలో విలీనం చేయాలనీ. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వాన్ని ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 21వ తేదీన ప్రారంభమైనదని, ధర్నా 27వ తేదీ వరకు కొనసాగు తుందని పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి దాసరి రామ్మోహనరావు, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బి ఢిల్లేశ్వ్రరావు, రాష్ట్ర కౌన్సిలర్ బొంతు అప్పలనాయుడు, సిహెచ్ కోటేశ్వర రావు, పి నాగభూషణరావు, కే రాజారావు, తలగాపు కామేశ్వ రరావు, షణ్ముఖరావు, మెలియాపుట్టి, కంచిలి, లావేరు, రణస్థలం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం, కాసాపేట సచివాలయం, పనుకుపేట గ్రామంలో ఈరోజు ఉదయం నుంచి ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతీ గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారి దీవెనలు, ఆశీర్వాదాలు స్వీకరించడం జరుగుతున్నది. ఈ అత్యంత ప్రతిష్టాత్మకంగా కార్యక్రమంలో పెద్ద యెత్తున మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో కార్గిల్ విజయ్ దివస్



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, నెయ్యిగాపుల సురేష్, గంగిరెడ్ల జగదీష్, మానేపల్లి ప్రవీణ్, సిరిపురపు గౌరీ శంకర్, వంగలపూడి నాని తదితరులు కార్గిల్ వీరుల చిత్ర పటాల ముందు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు మౌనం పాటించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు జై జవాన్...అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధ వీరుల గౌరవార్థం ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకుంటున్న కార్గిల్ విజయ్ దేవస్ కార్యక్రమాన్ని జనసేన పార్టీ కార్యాలయంలో జరుపుకోవటం గర్వంగా ఉందన్నారు. కార్గిల్ యుద్ధంలో పాకిస్తానీ బలగాలను ఉత్తర కార్గ్ జిల్లా శిఖరాగ్ర స్థానాల నుండి తొలగించినందుకు భారతదేశం సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన యుద్ధ వీరులకు వందన సమర్పణ చేశారు. కార్గిల్ పోరులో వీరమరణం పొందిన సైనికులు ప్రతి భారతీయుడు గుండెల్లో కొలువు ఉంటారన్నారు. వారు భరతమాత ముద్దు బిడ్డలుగా కొలువబడతారన్నారు. అనంతరం పట్టణ మెయిన్ రోడ్డులో కార్గిల్ యుద్ధ వీరుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కాసేపు మౌనం పాటించారు.

# 29న వై ఎస్ ఆర్ కాపునేస్తం

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 29వ తేదీన ప్రభుత్వం అమలు చేస్తున్న వై ఎస్ ఆర్ కాపు నేస్తం పథకం క్రింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ కార్య నిర్వాహక సంచాలకులు ఆర్.గెడ్డెమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో శుక్రవారం ఉ.గం.10.30ని.లకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల లబ్ధిదారులకు కాపు నేస్తం పథకం క్రింద ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు



**పార్వతీపురం మన్యం (పాలకొండ), (విశాఖ సమాచారమ్):** పశువుల అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని, వాటి పరిరక్షణకు గల చట్టాలను కఠినంగా అమలు చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారిణి కె.హేమలత తెలిపారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జంతు సంక్షేమ కమిటీ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జంతు సంక్షేమ చట్టాన్ని అమలు చేయుటకు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ పరిధిలో 300 మీటర్ల వరకూ జంతుబలి నిషేధం అని తెలిపారు. జంతువు బలులపై ప్రజలకు అవగాహన కలిగించుటకు దండోరా ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. కోడి పందాలు, పొట్టేలు పందాలు నిషేధ మని తెలిపారు. పాలకొండలో గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించుటకు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు తెలిపారు. విద్యార్థులకు స్కూల్ స్థాయి, మండల స్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. డీఎస్పీ ఎం.శ్రావణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పట్టుకున్న పశువుల సంరక్షణ కు స్థానికంగా గోశాల ఏర్పాటు చేయాలని సూచించారు. పశువుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ గోవు స%శ%రక్షణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లోగిస రామకృష్ణ మాట్లాడుతూ జీవో 23 కఠినంగా అమలు చేయాలని కోరారు. సంతలలో పశువులను పరిమితికి మించి రవాణా చేస్తున్నారని, అటువంటి వాహనాలు సీజ్ చేయాలని, తరచూ ఇటువంటి పనులకు పాల్పడేవారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని కోరారు. సంతలో వట్టిపోయిన, ముసలి పశువులను మాత్రమే రవాణా చేయాలని, అందుకుగానూ స్థానిక వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. జాతీయ పండుగలు, పర్వ దినాలలో మాంసం విక్రయాలు జరగకూడదని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండే జంతువుల పట్ల దయ ఉండే విధంగా బోధించాలని, వారికి వకృత్వ పోటీలు నిర్వహించి, సర్టిఫికెట్ అందజేయాలని కోరారు. అనుమతులు లేకుండా పశువుల రవాణా, పశువు మాంసం రవాణా, విక్రయాలు జరుప కూడదని తెలిపారు. పశువుల రవాణాకు ప్రత్యేకంగా రూపొందించిన వాహనాల్లో మాత్రమే రవాణా చేయాలని, వాటికి మంచినీళ్లు, దాణా అందించాలని తెలిపారు. గుమ్మలక్ష్మీపురం,కేదారిపురం కురుపాం సంతలనుండి పశువుల అక్రమ రవాణా అరికట్టాలని అన్నారు. పాలకొండలో గోశాలకు భూమిని కేటాయిస్తే గోశాల నిర్మించి, నిర్వహణ బాధ్యతలు చేపడతామని తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మాణిక్యాలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి జె. రామప్రసాదరావు, మునిసిపల్ కమీషనర్ రామారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరరావు, లేబర్ అధికారి కిరణ్ చంద్ర, ఎం పి డిఒ త్రినాధులు, యితర సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన భూములు గిరిజనులకు దక్కాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం పెద్దమరికి పంచాయతీ శివందరవలస గ్రామ పరిధిలోఒక వ్యక్తి కిప్రభుత్వం భూమి ఆ భూమిలో అతను నీలగిరి వేసుకున్నాడు. అలాగే ఇప్పుడు శివందరవలస గ్రామంలో మరల అతను జెసిపి పెట్టి నాలుగు ఐదు ఎకరాల భూమిని దున్నించేశాడు ఇవి పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి .సంఘం వి ఆర్ ఓ ని అడిగితే నాకు తెలియదు అని అన్నారు. సర్వేయర్ ని అడిగితే నేను భూమిని ఇవ్వలేదు అని అన్నారు. అయితే ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం అడ్డుకొని ఆ భూములను గిరిజనులకు పంచాలి అని అన్నారు. పార్వతీపురం అధికారులు వెంటనే చర్యలు తీసుకొని భూములను ఆపాలని అలాగే ఎస్సీ, ఎస్టీ సాగు చేస్తున్న భూములు మీద పెత్తందారు వర్గాలు దౌర్జన్యం చేస్తున్నారు వెంటనే ఆపాలని సిపిఐ. జిల్లా కార్యవర్గ సభ్యులు పి . సంఘం కోరారు.వెంటనే ఎమ్మెల్యే గారి నాయకత్వంలో భూములను పంచాలి అని కోరారు. లేనియెడల సిపిఐ నాయకత్వంలో భూములను పంచుతాము అని అన్నారు ఇందులో పాల్గొన్న వారు నామాల గంగ , మల్లిక త్రినాధ, కందుకూరి శశిరేఖ ,మంగా ,జయరాం తదితరులు పాల్గొన్నారు.

# అభాసు పాలవుతున్న చంద్రబాబు

శ్రీధర్ ఎస్‌టిజి



ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ సాగించడంలో రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు, సంస్థలు కీలకపాత్ర వహించవలసి ఉంటుంది. ముఖ్యంగా పాలక పక్షం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఆ విధానాలను సవరింప చేయటంలో ప్రతిపక్షాలదే కీలకపాత్ర. ప్రభుత్వానికి ప్రతిపక్షాలు ఒక సవాలుగా నిలుస్తూ పక్కలో బల్లెంలా వ్యవహరించవలసి ఉంటుంది. నిర్మాణాత్మక పాత్ర వహించే ప్రతిపక్షానికి ప్రజలు తమ మద్దతును అందజేస్తారు. బలమైన ప్రతిపక్షం చట్టసభలలో లేకపోవడం ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతమని అనేక మంది మహా నాయకులు అంగీకరించారు. ప్రస్తుతం దేశంలో కొత్త రూపాన్ని సంతరించుకున్న రాజకీయ రూపం ప్రతిపక్షాల మనుగడకు పెను సవాల్ గా మారుతోంది. దురదృష్టవశాత్తు ప్రతిపక్షాలకు వివిధ కారణాలవల్ల సంఘటిత శక్తి కొరవడటంతో పాలక పక్షాల ను నియంత్రించడం అసాధ్యమ వుతోంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపక్షాల పరిస్థితి జాతీయ స్థాయిలోని ప్రతిపక్షాలకు ఏమాత్రం తీసి పోవడం లేదు. ప్రధాన ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర వహించవలసిన తెలుగుదేశం పార్టీ తన విధి నిర్వహణలో విఫలమవుతూ అపహాస్యానికి గురవుతోంది. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రస్తుతం నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ ఏం మాట్లాడుతున్నారో కూడా అర్థం కాని పరిస్థితులలో ఉన్నారు. ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు ప్రజలను చైతన్య పరచకపోగా నవ్వులాటగా మారుతున్నాయి. చంద్రబాబు నాయకత్వం పైనే అనేక అనుమానాలను కలిగిస్తున్నాయి. ఒకప్పుడు కార్యకర్తల అండదండలతో, పటిష్టమైన నాయకత్వంతో ప్రజా ఉద్యమాలను నిర్వహించిన వామపక్షాలు పూర్తిగా చతికిల పడిపోయాయి. కేవలం పత్రికా ప్రకటనల ద్వారా మనుగడ సాగిస్తున్నాయన్నది నిర్వివాదం. తెలుగుదేశం పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల్లోకి దూసుకుపోయి రాబోయే ఎన్నికలలో జగన్ ప్రభుత్వానికి పెను సవాల్ గా రూపాంతరం చెందలేకపోతోంది. ఇందుకు ప్రధాన కారణం ఆ పార్టీలో నాయకత్వం లోపించడమే. తమని తాముగా జాతీయ అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించుకున్న తండ్రి కొడుకులు తప్పించి మరొకరు పార్టీ వ్యవహారాలలో చురుకైన పాత్ర వహించటానికి ఆస్కారం లేకపోవడంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది. రాష్ట్ర శాఖాఅధ్యక్షునిగా నియమితుడైన అచ్చెన్నాయుడు కేవలం ఉత్సవ విగ్రహంగా ఉంటున్నారే తప్పించి కార్యకర్తలు ఇతర నాయకులను కూడగట్టుకుని ముందుకు పోలేకపోతున్నారు. ఆయన వల్ల పార్టీకి ఒదిగేది ఏమీ లేదని తేలిపోయింది. అవినీతి ఆరోపణలలో చిక్కుకుని జైలు శిక్ష అనుభవించిన అచ్చెంనాయుడుకు ఏ విధమైన అధికారాలు,స్వేచ్ఛ లేవన్నది జగద్వితం. తండ్రి కొడుకులు వ్యవహరిస్తున్న ఏకపక్ష విధానం వల్ల పార్టీలో అసమ్మతి, అసంతృప్తి పెరిగిపోతున్నాయి. పార్టీ అధినేత లోఫర్లతోనూ, డాఫర్లతోనూ మాట్లాడతారే తప్పించి అసలైన కార్యకర్తలతో మాట్లాడారని పార్టీకి అత్యంత విశ్వాస పాత్రుడిగా గుర్తింపు పొందిన విజయవాడ ఎంపీ కేసినేని నాని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కనీసం 50 స్థానాలను దక్కించుకోగలిగితే మహారాష్ట్రలో శివసేన ప్రభుత్వాన్ని ఏకనాథ్ షిండే చీల్చినట్టుగా తమ పార్టీ అధినేత భారతీయ జనతా పార్టీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ను ఉపయోగించి వైసిపి ప్రభుత్వాన్ని దెబ్బతీస్తుందని ఆయన ప్రకటించినట్లుగా వార్తలు వచ్చాయి. ఇప్పటివరకు ఈ విషయమై తెలుగుదేశం పార్టీ ఏ విధంగానూ స్పందించకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. అయితే తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికలలో అన్ని స్థానాలను గెలుచుకోగలదా? అన్నదే ప్రశ్నార్థకం. నాని వ్యక్తం చేసిన అభిప్రాయం అమలు జరగటానికి తెలుగుదేశం పార్టీ నాయకత్వం అష్ట కష్టాలు పడవలసి ఉంటుంది. ప్రస్తుతానికి తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో పటిష్టమైన నాయకత్వం లేదు. సుమారు 60, 70 నియోజకవర్గాలలో అభ్యర్థులే లభించటం కష్టమని భావిస్తున్నారు. మరోవైపు జగన్ ప్రభుత్వానికి కొన్ని పత్రికలలోనూ చానల్స్ లోను కనిపిస్తున్న వ్యతిరేకత క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి ఎదురయ్యే అవకాశాలే లేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రబాబు చేస్తున్న ప్రకటనలలో రాజకీయ దురుద్దేశం తప్పించి నిర్మాణాత్మక విమర్శలు లేవని ప్రజలు గుర్తించారని చెప్పటానికి ఆయన ప్రసంగాలను చూసి ప్రజలు నవ్వుతున్న దృశ్యాలే నిదర్శనం. నేనే కనక ముఖ్యమంత్రిగా ఉంటే కోవిడ్ వచ్చేదా? అని ఆయన వేసిన ప్రశ్నకు ప్రజలు విరగబడి నవ్వారు. మరో సందర్భంలో జగన్మోహన్ రెడ్డి కుమార్తెలు ఒకరు లండన్ లోను మరొకరు పారిస్ లోను చదువుకుంటున్నారు. మీరు మాత్రం వాగులు వంకలు దాటుకుంటూ స్కూళ్లకు వెళ్లాలా? ఇదేం న్యాయమని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు గురయ్యాయి. తన కుమారుడు లోకేష్ అమెరికాలోనే చదువుకున్నార న్న విషయాన్ని ఆయన మర్చిపోయారా అన్న ప్రశ్నలను వైసీపీ నాయకులు సంధించినప్పుడు బాబు ఇరకాటంలో పడిపోయారు. సంవత్సరానికి 560 కోట్ల రూపాయలను జీతంగా తీసుకుంటున్న మైక్రోసాఫ్ట్ అధినేత సత్యా నాదెళ్లను తానే ఐటి రంగం వైపు దృష్టి మళ్లించానని చంద్రబాబు చెప్తున్నారు. సత్యా తండ్రి యుగంధర్ మన రాష్ట్రంలో పేరుపొందిన ఐఏఎస్ అధికారి. ఆయనకు తానే ఈ సలహా ఇచ్చినట్లు బాబు గుర్తు చేస్తున్నారు. అయితే యుగంధర్ కు ఉన్న అనుభవం, దూరదృష్టి చంద్రబాబు సలహాలను కోరుకుంటుందా అన్నదే సమస్య. అదే విధంగా జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులలోకి నెట్టు వేస్తోందని ఆరోపిస్తున్న చంద్రబాబుకు అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుకు కేంద్రం పెద్ద షాక్ ఇచ్చింది. సుమారు 1,50,000 కోట్లకు చంద్రబాబు ప్రభుత్వం లెక్కలు చెప్పకుండా తప్పించుకుందని కాగ్ ధ్రువీకరించినట్లు కేంద్రం తెలుగుదేశం సభ్యునికి సమాధానంగా తెలియజేసింది. ఇప్పటివరకు ఈ విషయమై బాబు, యనమల పెదవి విప్పలేదు. జగన్ భార్య సూట్ కేసులు సర్దుకుంటోందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ఆరోపించారు. ఈ తెలుగు వీర వనిత భర్తను కొట్టి జైలుకు పంపించిన చరిత్రకల వ్యక్తి. ఆమె చేసిన విమర్శలను ఎవరూ పట్టించుకోవడం లేదు. అయితే ఈ ఆరోపణలను రుజువు చేసే సాక్షాధారాలు ఆమె చూపలేదు. జగన్ భార్య ప్రత్యక్షంగా గాని,పరోక్షంగా గాని రాజకీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోరన్నది ప్రతి ఒక్కరికి తెలుసు. గతంలో కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ గా చంద్రబాబు తొలుత వెనుకబడ్డ తరగతులకు చెందిన ఒకరిని ఎంపిక చేశారు. హైదరాబాదు నుంచి విజయవాడ వచ్చే లోపు ఈ అభ్యర్థి మారిపోయి కడియాల రాఘవరావు అన్న అస్మదీయుడు చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ మార్పు వెనుక కీలకపాత్ర వహించిన వ్యక్తి ఎవరో ప్రతి ఒక్కరికీ తెలుసు. అదే విధంగా విధాన సభ ఎన్నికలలో కుప్పం నుంచి పోటీ చేస్తున్న చంద్రబాబును గెలిపించటంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరుతూ భువనేశ్వరి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన సంగతి అందరికీ తెలుసు.

ఇప్పటికీ అనేక విషయాలలో చంద్రబాబు కంటే కుటుంబ సభ్యులే తుది నిర్ణయం తీసుకుంటారన్న అభిప్రాయాన్ని పార్టీ నాయకులే ఒప్పుకుంటారు. గతంతో పోల్చి చూస్తే వివిధ కారణాల దృష్ట్యా చంద్రబాబు ఆధిపత్యానికి పార్టీలో బ్రేకు పడినట్టు కనిపిస్తోంది. ఆయన వారసుడిగా లోకేష్ ఆశించిన మేరకు విజయం సాధించే అవకాశాలు లేవు. ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఎవరు నడిపిస్తారన్నదే ప్రశ్నార్థకం. ప్రతిపక్ష నాయకునిగా చంద్రబాబు తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ప్రతి ఒక్క విషయాన్ని రాజకీయం చేసి అభాసు పాలవుతున్నారు. రాజశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులుగా వ్యవహరించారు. రాజశేఖర్ రెడ్డి సభలోపలా బయటా కూడా ఎంతో హుందాగా వ్యవహరించేవారు. నిర్మాణాత్మక విమర్శలు చేసి సాక్షాధారాలతో ప్రభుత్వాన్ని ఎండ కట్టేవారు. ప్రతిపక్షంలో ఉండటం ఒక నేరంగానో, అవమానంగానో భావించక ప్రజా విశ్వాసాన్ని పొందటానికి చంద్రబాబు తన స్నేహితుడైన రాజశేఖర్ రెడ్డిని అనుసరించిన పక్షంలో ఆశించిన ఫలితాలు లభించవచ్చు. అయితే బలమైన ప్రజా మద్దతుతో ఇప్పటివరకు అన్ని ఎన్నికలలో విజయం సాధించిన జగన్మోహన్ రెడ్డిని ఢీకొనటానికి చంద్రబాబు పార్టీలో మౌళికమైన మార్పులు చేసి నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తే తప్పించి రాజకీయ భవితవ్యం శూన్యమని చెప్పక తప్పదు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం అనేక విద్యా కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ పేర్కొన్నారు . విద్యపై ప్రత్యేక దృష్టి పెడతానని , విద్యా వవస్థలో మార్పులు రావాలని అన్నారు . మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో 11 మండలాల ఏటిడబ్ల్యూఓలు , గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన మెనూ అమలు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు . అందుబాటులో ఉన్న మానవ వనరులను సక్రమంగా వినియోగించాలని సూచించారు . విద్యార్థులకు గుడ్లు పాలు సక్రమంగా సరఫరా చేయాలని ఆదేశించారు . జగనన్న విద్యా కానుక కిట్లు ప్రతీ విద్యార్థికి పంపిణీ చేయాలని అన్నారు . విద్యాక్యాలెండరు , పాఠ్యాంశాల ప్రణాళిక సక్రమంగా అమలు చేయాలన్నారు . ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సాధన చేసి బోధించాలని చెప్పారు. ప్రతీ నెలా రెండు విడతలు స్టాఫ్ మీటింగ్లు పెట్టాలన్నారు . ప్రధానోపాధ్యాయుడి ఆదేశాలు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది తప్పని సరిగా పాటించాలని సూచించారు . నెలకు ఒక సారి విద్యార్థుల తలిదండ్రుల మీటింగు నిర్వహించాలని , విద్యార్థుల క్రమ శిక్షణ విద్యా సామర్థ్యాలు తలిదండ్రులకు వివరించాలన్నారు . విద్యార్థులు పాఠశాలలో సెల్ఫోన్లు వినియోగించకూడదన్నారు . ఉపాధ్యాయులు తరగతి గదిలోకి మొబైల్ఫోన్లును వెంట తీసుకుని వెళ్లకూడదని అన్నారు . బాలికల ఆశ్రమ పాఠశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు . అమలు చేయాలని సూచించారు . విద్యార్థులకు మూమెంట్ రిజిష్టరు ప్రధానోపాధ్యాయుడు పాఠశాల నిర్ణీత సమయానికి పదిహేను నిమిషాలు ముందుగా చేరుకోవాలని చెప్పారు . పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం శ్రద్ధ తీసుకోవాలన్నారు.

అమ్మ ఒడి నుండి రెండు వేలు పాఠశాలలకు కేటాయిస్తున్నారని , మరుగుదొడ్లు ఉన్న పాఠశాలల్లో రూ . 6 వేల వేతనంపై పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు . పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వసతి గృహం వార్డెన్ విధులు నిర్వహించ కూడదన్నారు . ప్రతీ మూడు నెలలకు వసతి గృహం నిర్వహణ బాధ్యత మరొక ఉపాధ్యాయుడికి అప్పగించాలని చెప్పారు . తాగునీటి పథకాలు వినియోగం లోకి తీసుకుని రావాలని పేర్కొన్నారు . మన బడి నాడు నేడు రెండవ దశలో పాఠశాలలను సుందరంగా తీరిదిద్దాలన్నారు . నాడు నేడు పనులు వద్దని రద్దుచేస్తే పాఠశాల ప్రధానోపాధ్యాయుడుని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు . పాఠశాలల్లో ఆహ్లాదకర వాతా వరణం ఉండాలని చెప్పారు . ఉపాధ్యాయుల సమస్యలపై తనను నేరుగా కలవవచ్చన్నారు . సి ఆర్ టి సేవలు సక్రమంగా వినియోగించాలన్నారు . డ్రాపౌట్లు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు . ఈ సమావేశంలో ఏటిడబ్లూ ఓలు ఎల్.రజని , క్రాంతి కుమార్ , మల్లిఖార్జున 11 మండలాల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .



రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనురు మల్లునాయుడు పుట్టిన రోజు సందర్భంగా చోడవరంలో ప్రేమ సమాజంలో మరియు అప్పల రాజు పురం లలిత వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.
**చోడవరం, (విశాఖ సమాచారమ్)**


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




# కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

**9393949347**

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

**90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.**

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# సౌమ్యగిరిపై విత్తన బంతులు నాటిన భీమిలి నీడీ వెల్ఫేర్



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్, ది సన్ స్కూల్, ఆదిత్య ఫిజియోథెరపీ సంయుక్త ఆధ్వర్యంలో భీమిలి సౌమ్యగిరిపై రెండు వేల విత్తన బంతులు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ముమ్మిడిశెట్టి ఆధిత్య మాట్లాడుతూ గ్రీన్ భీమిలి లక్ష్యంగా ఈ విత్తన బంతులు నాటే కార్యక్రమం చేపట్టామని భవిష్యత్తులో మరింత మందిని కలుపుకుని విస్తృతంగా సీడ్ ప్లాంటేషన్ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటేష్, పప్పు భరద్వాజ్, రాజేటి బసవ కృష్ణమూర్తి, కంటంబుక్త ముత్యాలరావు, కాళ్ళ సన్నీ, బిశ్రీనివాసు, ఎమ్.త్రిపూర్ణ ఆచారి, ఏచూరి విక్రమాదిత్య, కిరణ్, డాక్టర్ జ్యోతి, టి.ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారమ్మ అమ్మవారి జాతర



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13 వార్డు దారపాలెం లో కొలువైన శ్రీ బంగారమ్మ తల్లి జాతర మహోత్సవాలు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగామంగళవారం నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ దంపతులు, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల , వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు . అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టివలస చెరువు దుర్వాసన రాకుండా మార్గం చూడండి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): చిట్టివలస చెరువు తీవ్ర దుర్వాసన రావడంతో మత్స్యకారులు తో కలిసి కొంతవరకు శుభ్రం చేసామనీ జిల్లా మత్స్యకార సహకార సంఘం వైస్ చైర్మన్ సింగిడి గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు దగ్గర రంగూరి లే అవుట్ కాలువలు మొత్తం అపార్టమెంట్ లో ఉన్న చెత్తా చెదారం చేరడం ద్వారా ఈ దుర్వాసన వస్తుందని అన్నారు. గతంలో భీమిలి రోడ్డునకు, చెరువుకు మధ్యలో జివిఎంసి ఏర్పటుచేసిన కాలువ నీరు సుఖీభవ లే అవుట్ మీద గా ఉప్పుగల్లీలకు చేరేదనీ కానీ అనదికారికం గా లే అవుట్ వారు కాలువులు బంద్ చేయడం జరిగిందనీ వాపోయారు. దాంతో ఈ విధంగా తయారు అయినట్లు చెప్పారు. ఇప్పటికైనా జివిఎంసి వారు తగు చర్యలు తీసుకోవల్సింది గా ఆయన కోరారు.

# రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డాక్టర్ హిమ శేఖర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ తరపున ప్రెసిడెంట్ సాన త్రినాథ్ సెక్రటరీ గా పి రాజేష్, అసిస్టెంట్ గవర్నర్ పి పవన్, రోటరీ సభ్యులు కే సతీష్ , ప్రసాద్ , కే అరుణ్ ,కే రమణ అప్పారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోట్రాక్ట్ నూతన అధ్యక్షులుగా ఎం శృతి ,సెక్రటరీగా జే పునీత, ట్రెజరర్ గా పి మేఘన ఏకగ్రీవంగా ఎన్నికై సమావేశంలో ప్రమాణ స్వీకారం చేశారు .ఈ కార్యక్రమం లో పాస్ట్ ప్రెసిడెంట్ రాజేశ్వరి ప్రసాద్ కొత్త కార్యవర్గాన్ని ఇన్స్టాల్ చేశారు. ఈ సమావేశానికి హిమ శేఖర్ సంస్థల అధినేత కే జనార్దన్ , కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు . సందర్భంగా డాక్టర్ హిమ శేఖర్ కాలేజ్ రోట్రాక్ట్ వారిచే బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు 52 యూనిట్లు రక్తం సేకరణ జరిగినది రోట్రాక్ట్ అనేది రోటరీ యొక్క అనుబంధ సంస్థ ఈ సంస్థ మరిన్ని కార్యక్రమాలు చేపడతారని నూతన కార్యవర్గం తెలియపరిచారు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 87 వార్డు లో మంగళవారం పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశారు.జీవీఎంసీ నిధులు నుండి సుమారు 70 లక్షలు రూపాయల తో రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు జీవీఎంసీ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ కలిసి అభివృద్ధి పనులు కి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. వడ్లపూడి నుండి కణితి వెళ్ళే ప్రధాన రోడ్డు, గణేష్ నగర్ లో, వడ్లపూడి ముస్లిం వీధిలో రోడ్లు కి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ కమిషనర్ సింహాచలం, టీడీపీ నాయకులు విజయరామరాజు, రాజన్ రాజు, కర్రి కన్నారావు, సత్తిబాబు, సూరిబాబు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రోటరీ సేవ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక జీవీఎంసీ టౌన్ గర్ల్స్ హై స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు 300 నోటు పుస్తకాలు, అలాగే మార్టూరులో ఉన్న జడ్పీ స్కూల్ కి మూడు, నాలుగు తరగతికి చదువుతున్న విద్యార్థులకు 200 పుస్తకాలు రాఖీ క్లబ్ పంపిణీ చేసింది .ఈ కార్యక్రమానికి క్లబ్బు అసిస్టెంట్ గవర్నర్ పవన్ ,ప్రెసిడెంట్ సానా త్రినాథ్ సెక్రటరీ రాజేష్ నాయుడు , సతీష్ సీనియర్ మెంబర్ కుమార్ హాజరు అయ్యారు.

# పార్టీ బలోపేతానికి బిజెపి ముఖ్యనాయకుల సమావేశం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గండి వెంకట సత్యనారాయణ రావు అధ్యక్షత వహించారు. అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి , పుట్టా గంగయ్య , అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు పొన్నగంటి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు అనకాపల్లి జిల్లా లో గల ఏడు నియోజకవర్గాలకు సంయోజక్ లు, ప్రబారీలు,సమన్వయ కర్తలను నియమించి పేర్లను వెల్లడించడం జరిగింది.పార్టీని బూత్ స్థాయి లో బలోపేతం చేయడానికి శక్తి కేంద్రాల లను ముఖ్య నాయకులు ఐదు రోజులు పర్యటించి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, ఎంపీటీసీ చదరం నాగేశ్వర రావు పట్టాభి ప్రసాద్,కిసాన్ మోర్చ జోనల్ ఇంఛార్జి శ్రీ పాకలపాటి రవి రాజు , కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భక్త సాయిరాం , అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త కర్రి. రామకృష్ణ , జిల్లా నుంచి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద 'హలో బి.సి- ఛలో ఢిల్లీ' కార్యక్రమం పోస్టర్‌ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. రాష్ట్ర బి.సి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆగష్టు 2,3 తేదీలలో జరగనుంది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ కార్యక్రమం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర బి.సి సంఘం ఉపాధ్యక్షుడు పితాని ప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బి.సి గణన, బిసిల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బి.సి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు తదితర అంశాలపై ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు సుంకరి రమణ మూర్తి, రాష్ట్ర బి.సి సంఘం కార్యదర్శి డాక్టర్ వారణాశి అన్నాజి రావు, వి.శ్యామ్ సుందర్ నాయుడు, ఎం.రాంబాబు, లక్ష్మణ రెడ్డి, బసవ కృష్ణమూర్తి, దేముడు బాబు, రౌతు గోపి, డాక్టర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. WAT-RSO-TENDER-07-2022
పని పేరు మరియు ప్రదేశం: సింహాచలం నార్త్ (SCMN), విశాఖపట్నం వద్ద 44 + 6 పడకల రన్నింగ్ రూమ్‌ను రెండు సంవత్సరాల కాలంపాటు నిర్వహించుట.
టెండరు విలువ: ₹1,82,56,556.62, బయానా: ₹2,41,300/-, టెండరు ఫారం ఖరీదు: ₹5,900/-, పని పూర్తి చేయు కాలం: రెండు సంవత్సరములు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 16.08.2022న 1600 గంటలకు.
పూర్తి వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (OP), విశాఖపట్నం
PR-327/N/22-23

# మారుమూల గిరిపల్లెలకు విద్యుత్తు వెలుగులు అందించాలి






పాడేరు, (విశాఖ సమాచారమ్): మారుమూల గిరి పల్లెలకు విద్యుత్తు వెలుగులు అందించాలని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ అన్నారు . ఎన్టీపిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ జి ఎస్ ఫణి కిరణ్ అధ్యక్షతన ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీపిసి ఆధ్వర్యంలో స్థానిక కాఫీ హౌస్లో మంగళవారం నిర్వహించిన మహోత్సవం నాకు పి ఓ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో విద్యుత్తో ఎనలేని అనుబంధం ఏర్పడిందన్నారు . ఏజెన్సీలో 3803 గిరిజన ఆవాసాలున్నాయని , 35 గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం లేదన్నారు . ఆయా గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించడానికి రూ . 4. కోట్ల 50 లక్షల వ్యయంతో ప్రతిపాదనలు పంపించామన్నారు . 200 వందల గ్రామాలకు సింగిల్ ఫేజ్ విద్యుత్తు మాత్రమే సరఫరా చేస్తున్నారన్నారు . విద్యుత్ శాఖ సిబ్బంది మరింత శ్రద్ధతో సేవలందించి లోవోల్టేజి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు . విద్యుత్తు వినియోగదారుల హక్కులపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు . చాలా చోట్ల ఇనుప విద్యుత్తు స్థంభాలు తుప్పుపడుతున్నాయని , విద్యుత్తు వైర్లు కిందకు వేలాడి ప్రాణ నష్టం , పశువుల నష్టం వాటిల్లుతుందన్నారు . ట్రాన్స్కో సిబ్బంది స్పందించి సవరించాలన్నారు . ట్రాన్స్కో సిబ్బంది బాధ్యతా యుతంగా మెరుగైన సేవలందించారు . కొన్ని చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను దొంగిలిస్తున్నారని అన్నారు . అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు . ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం రెండువందల యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తోందన్నారు . లక్ష 10 వేల మందికి ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నా రన్నారు. విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని సూచించారు . ఎన్టీపిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ జి ఎస్ ఫణి కిరణ్ మాట్లాడుతూ విద్యుత్తు రంగంలో సాధించిన ప్రగతిని వివరించారు . ఎనిమిది ఏళ్లలో 1 లక్షల 85 వేల మెగా యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసామన్నారు . ఈ సమావేశంలో ట్రాన్స్కో ఎడి ఇ భాస్కరరావు , ఎ ఇ ప్రభాకరరావు , సర్పంచ్ కె . ఉషారాణి , విద్యుత్తు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్



చోడవరం, (విశాఖ సమాచారమ్): మంగళవారం చోడవరంలో మాధవా ఫంక్షన్ హాలులో అనకాపల్లి జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో విద్యుత్ శాఖ మరియు ఎన్టీపీసీ యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన అజాదిక అమృత్ మహోత్సవం ( ఉజ్వల భారత్ ఉజ్వల భవిష్యత్ ) విద్యుత్ ఏ2047 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్ మరియు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ విచ్చేసి అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ గారితో కలిసి ఈ యొక్క కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ నీ ప్రజలు అందరూ పొదుపులో భాగంగా విద్యుత్ అదా చేయమని కోరుతూ ఎన్ని రంగాల్లో విద్యుత్ సమకూరుతుందో అన్ని మార్గాల్లో కూడా విద్యుత్ వనరులను సమకూర్చుకొని విద్యుత్ భావితరాలకు చాలా అవసరం అని తెలియజేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న అనేక విద్యుత్ సబ్సిడీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ గారు, ఎన్టీపీసీ యాజమాన్యం, ఇపిడిసిఎల్ ఉన్నత అధికార్లు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఓక్రిడ్జ్ విద్యార్థులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్టణం జిల్లా, తగరపువలస దరి సింగన బందలో ఉన్న ఓక్రిడ్జ్ పాఠశాల విద్యార్థులు సిబిఎస్సి- 2022 10 & 12 గ్రేడ్ పరీక్ష ఫలితాలు లో మంచి ఫలితాలు సాధించారనీ ఓక్రిడ్జ్ పాఠశాల ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ సరాసరి 92.71 కాగా 14% విద్యార్థులు 90% సాధించినందుకు చాలా గర్వంగా ఉందనీ తెలిపారు. డైరెక్టర్ అమిత్ జైన్ మాట్లాడుతూ పాఠశాల సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకుని విద్యార్థులకు అందించిన ప్రోత్సాహం, ప్రేరణతోనే ఈ విశిష్ట ఫలితాలను సాధించారనీ తెలిపారు.అద్భుత ఫలితాలు సాధనకు సహకరించిన విద్యార్థులుకు ,ఉపాధ్యాయులుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రేడ్ 12 లో500- 480 సాధించిన ఆర్నర్ సాహూ,500- 476 హేమంత్, గ్రేడ్ 10 లో 500-480 మార్కులు, 500- 472 మార్కులు శశాంక్ యాదవ్, చింతల సీజల్ 500-463 మార్కులు తెచ్చుకున్నారనీ తెలిపారు. విద్యార్థులును ఉన్నత శిఖరాలను చేరుకునేలా చూసేది ఉపాధ్యాయులు అనీ అంతేకాకుండా, యాజమాన్యం, సిబ్బంది క్రమశిక్షణ తోడై ఉందనీ తెలిపారు. మా పాఠశాల సిద్ధాంతాలపైన విశ్వాసం ఉంచి తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం కల్పించిన విద్యార్థుల తల్లితండ్రులుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నాగ జగదీష్ జన్మదిన వేడుకలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శాసన మండలి సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో అట్టహాసంగా జరిగాయి. ఉదయం 10 గంటలకు అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు మాజీ హోం శాఖ మాత్యులు నిమ్మకాయల చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. బొలిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ,పీలా గోవింద సత్యనారాయణ పప్పల చలపతిరావు తెలుగుదేశం పార్టీ నాయకులు పి వి జి కుమార్ ప్రగడ నాగేశ్వరరావు, బత్తుల తాతయ్య బాబు, దువ్వారపు రామారావు అన్ని నియోజకవర్గాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు భారీ స్థాయిలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. నాగ జగదీష్ కి 63వవ జన్మదిన సందర్భంగా 63 కేజీల కేకును నాగ జగదీష్ చేత చినరాజప్ప కేక్ కట్ చేసి నాగ జగదీష్ కి తినిపించారు. అనంతరం నాగ జగదీష్ కు పూలమాలవేసి శాలువాతో నాయకులందరూ సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చినరాజప్ప మాట్లాడుతూ నాగ జగదీష్ నిబద్ధత కలిగిన నాయకుడని పార్టీలో ఏ పని అప్పగించిన బాధ్యతగా పనిచేస్తారని చినరాజప్ప కొనియాడారు. డాక్టర్ నారాయణరావు కొణతాల వెంకటరావు మల్ల సురేంద్ర బొడ్డేడ జోగినాయుడు పోలవరపు త్రినాథరావు సురే సతీష్ కడిమిశెట్టి నరసింహారావు పెంటకోట రాము సుబ్బలక్ష్మి షేక్ బాబర్ ఒమ్మి సత్యనారాయణ కుంద్రం రామనాయుడు కాయల ప్రసన్న లక్ష్మి బీసెట్టి హేమ కొణతాల రత్నకుమారి, వేదులు సూర్యప్రభ పార్లమెంట్ పరిధిలో నాయకులందరూ పాల్గొన్నారు. బ్లడ్ బ్యాంకు వారు సహకారంతో రక్తదాన శిబిరం కార్యకర్తలు నిర్వహించారు.విశాఖ మెడికవర్ మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజలకు చికిత్స చేసి అవసరమైనమందులు పంపిణీ చేశారు.

# వర్షంలో సైతం గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మంగళవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కొనసాగించారు. తుమ్మపాల గ్రామంలో ఒకటో సచివాలయం కొత్తపేట వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను అందజేశారు. అలాగే తన కింద ఉన్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు ముఖ్యంగా డ్రైనేజ్ సమస్యను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు అలాగే అర్హత కలిగిన వారికి ఇంకా ప్రభుత్వ పథకాలు వచ్చే నెల నుంచి అందేలా చర్యలు తీసుకోవాలని అమర్నాథ్ ఆదేశించారు. అనంతరం సచివాలయం పరిధిలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి సమీక్ష సమావేశంలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాలలో సుమారు 830 మందికి 15 కోట్ల రూపాయలను పింఛను కింద అందచేశామని చెప్పారు కొత్తగా మరో 24 మందికి పింఛన్లు వచ్చాయని, త్వరలోనే వాటిని అందిస్తాం అని చెప్పారు. అలాగే ఒకరికి వికలాంగ పింఛను వచ్చింది అని తెలియజేశారు. అమ్మఒడి కింద 2019-20 లో 485 మందికి 72 లక్షలు, 20-21 లో 504 మందికి సుమారు 70 లక్షలు, 21-22 ఆర్థిక సంవత్సరంలో 720 మందికి కోటి 80 వేల రూపాయలు అందజేశా మని తెలిపారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమంలో కొంతమంది కాలువలు, రోడ్లు కావాలని కోరారని వాటిని నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..15 వ ఆర్థిక సంఘం నిధులు 1.33 కోట్ల రూపాయలు ఉన్నాయని దీంతో కాలువలు నిర్మించాలని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు.అలాగే ప్రతి సచివాలయ పరిధిలో 20 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కేటాయించారని తెలియజేశారు. అనకాపల్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ విల్లూరి సూరికుమారి శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, ఎంపీటీసీలు పంచదార్ల కన్నారావు, అశోక్, ఎంపీడీవో చంద్రశేఖర్, తుమ్మపాల గ్రామ సర్పంచ్ తట్టా పెంటయ్య, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పిడి గాంధీ , రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, పిలా బుజ్జి, చదరం చిన్న,కళ్యాణ్ చక్రవర్తి, కనుబుడ్డి శంకర్, ఆడారి సూరిబాబు, సత్యనారాయణ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో మహిళలు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం చేస్తే కేసు నమోదు



**విజయనగరం:** బాల్య వివాహం చేయడం నేరమని, అటువంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ఆదేశించారు. బాల్య వివాహం చేసినవారే కాకుండా, అందుకు సహకరించిన వారు కూడా శిక్షార్హులేనని స్పష్టం చేశారు. బాల్య వివాహం జరిగిన కల్యాణ మండపాలు, చేసిన పురోహితులు, మతపెద్దలపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో బాల్య వివాహాలు, బాలల హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టరేట్ లో మంగళవారం వివిధ శాఖల అధికారులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ పిడి బి.శాంతకుమారి మాట్లాడుతూ, బాల్య వివాహాలు అరికట్టేందుకు జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. 2012 నుంచి ఇప్పటివరకు సుమారు 275 బాల్య వివాహాలు జరిగినట్లు తెలిపారు. వాటిని అడ్డుకొనేందుకు వివిధ స్థాయిల్లో సిబ్బంది కృషి చేస్తున్నారని చెప్పారు.

ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ, బాల్య వివాహాలను సంపూర్ణంగా అరికట్టి, విజయనగరం జిల్లాను ఆదర్శ జిల్లాగా రూపొందించాలని కోరారు. బాల్య వివాహం చేసే తల్లితండ్రులపై ఇకనుంచీ తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. అలాగే వివాహం చేసే కల్యాణ మండపాన్ని సీజ్ చేయాలని, పురోహితులు, వివాహానికి సహకరించే వారిపైనా కేసు పెట్టాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడానికి అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని, దీనికోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబరు 1098కు విస్తృత ప్రాచుర్యం కల్పించాలని కోరారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని పేర్కొంటూ, కల్యాణమండపాలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ వివాహానికి, కల్యాణ మండపాల నిర్వాహకులు వధూవరుల వయస్సును ధృవీకరించే విద్యార్హతల సర్టిఫికేట్లను తప్పనిసరిగా తీసుకోవాలని, ఈ మేరకు అధికారులు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఇటువంటి వివాహాలు ఎక్కువగా జరిగే మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు జరగడానికి కారణాలను అన్వేషించాలని సూచించారు.

పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతుల్లో డ్రాపౌట్లు, వలసలు, ఆర్థిక పరిస్థితులు, అవగాహనా లోపం బాల్య వివాహాలకు కారణాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉంటే, చాలావరకు బాల్య వివాహాలను నివారించవచ్చని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో, అవగాహన పెంచడంలో పోలీసు, విద్యాశాఖలు క్రియాశీల పాత్ర పోషించాలని కోరారు. విపరీతమైన వత్తిడి కారణంగా, ఇటీవల కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిపోయాయని ఛైర్మన్ అన్నారు. చదువు పేరుతో పెడుతున్న వత్తిడి కారణంగా, చిన్నతనంలోనే ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉదయం 5 గంటలు నుంచి రాత్రి 10 గంటలు వరకు చదివిస్తూ, విద్యార్థులపై విపరీతమై వత్తిడి తెస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ విద్యాసంస్థలను తరచూ తనిఖీ చేయాలని విద్యాశాఖాధికారులకు ఛైర్మన్ సూచించారు. సమావేశానికి హాజరు కాని పోలీసు, విద్యాశాఖాధికారులపై ఛైర్మన్ అప్పారావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జిల్లా ఛైర్మన్ హిమబిందు మాట్లాడుతూ, తల్లితండ్రుల దృక్పథంలో మార్పు వచ్చినప్పుడే బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా దగ్గరి బంధువులతోనే జరుగుతున్నాయని చెప్పారు. బాల్య వివాహాలు చేసేవారిపై కేసు నమోదు చేసి, వారిపై చర్యలు తీసుకున్నప్పుడే, ప్రజల్లో భయం పెరుగుతుందని సూచించారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు, సినిమాలు, తల్లితండ్రులు పట్టించుకోకపోవడం, వివాహేతర సంబంధాలు తదితర కారణాల ద్వారా పిల్లలు పెడత్రోవ పడుతున్నారని అన్నారు. అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా చాలావరకు ఇలాంటి అనర్థాలను అరికట్టవచ్చని సూచించారు.

జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు మాట్లాడుతూ, విద్యార్థులపై పెరుగుతున్న వత్తిడిని తగ్గించేందుకు నూతన జాతీయ విద్యావిధానం కొంతమేరకు దోహదపడుతుందని అన్నారు. దీనివల్ల ఇష్టంలేని సబ్జెక్టును వదిలేసి, చదువు మధ్యలోనే మరో సబ్జెక్టుకు మారే అవకాశం విద్యార్థులకు లభిస్తుందని చెప్పారు. క్రెడిట్స్ ఇవ్వడం వల్ల, విద్యార్థులు విద్యాసంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదం ఉండదని అన్నారు. డ్రాపౌట్స్ ను నివారించేందుకు, విద్యార్థులపై వత్తిడిని తగ్గించేందుకు ఇదొక గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై వరల్డ్ విజన్ రూపొందించిన గోడపత్రికలను, పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, ఎంపిడిఓలు, తాశీల్దార్లు, ఎంఇఓలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఎన్‌జిఓలు, ఛైల్డ్‌లైన్, డిసిపియు, ఒన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ హాస్టల్స్‌లో అనధికార వ్యక్తులు ?

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం హాస్టల్స్‌లో ఏయూ అధికారులు తనిఖీలు జరిపారు. మంగళవారం ఉదయం నాగార్జున వసతిగృహంలో తనిఖీలు నిర్వహించగా 12 మంది, సిద్ధార్థ వసతి గృహంలో 3 బయటి వ్యక్తులు హాస్టల్‌లో ఉండటం అధికారుల దృష్టికి వచ్చింది. వీరికి ఆశ్రయం ఇచ్చిన విద్యార్థులను పిలిపించి అధికారులు మాట్లాడారు. హాస్టల్స్‌లో విద్యార్థులు మాత్రమే ఉండాలని బయటి వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వరాదని ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ స్పష్టం చేశారు. ఆశ్రయం ఇచ్చిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బయటి వ్యక్తులకు వర్సిటీలో ప్రవేశం కల్పించడం, ఆశ్రయం ఇవ్వడం వలన సమస్యలు వచ్చే అవకాశం ఉందని విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

హాస్టల్స్‌లో తమకు కేటాయించిన గదిలో విద్యార్థులు మాత్రమే ఉండాలని, ఇతర వ్యక్తులు ఆశ్రయం పొందడం, అనధికారికంగా హాస్టల్స్‌లో ఉండటం సరికాదని చెప్పారు. నిరంతరం హాస్టల్స్‌లో తనిఖీలు జరుపుతామని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బయటి వ్యక్తులకు ఆశ్రయం ఇచ్చి వర్సిటీ విద్యార్థులు ఇబ్బందుల్లో పడవద్దని చెప్పారు. విద్యార్థులు తమ సమయాన్ని పూర్తి స్థాయిలో జ్ఞాన సముపార్జనకు వెచ్చించాలని సూచించారు.



కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్.విజయమోహన్, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, వార్డెన్లు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం

ఆహ్వానం

"అవతలివైపుకే..."

ఉప్పల అప్పలరాజు కవితా సంపుటి

ఆవిష్కరణ సభ




తేది : 27-07-2022, బుధవారము
సమయం : సా॥ 6.00 గం॥లకు,
వేదిక : పౌర గ్రంథాలయం, పెద్దహాలు, ఎ.సి., ద్వారకానగర్, విశాఖపట్నం.

సభాధ్యక్షులు : ఆచార్య కె.ఎస్. చలం, పూర్వ యు.పి.ఎస్.సి. సభ్యులు
ప్రారంభోపన్యాసం : ఆచార్య చందు సుబ్బారావు, విశాఖ అరసం అధ్యక్షులు
ముఖ్య అతిథి & ఆవిష్కర్త : శ్రీ పెనుగొండ లక్ష్మీనారాయణ, అరసం జాతీయ కార్యదర్శి
తొలిప్రతి స్వీకరణ : శ్రీ కె. ఉమాపతి, ఎ.ఎ.యస్.ఓ. రిటైర్డ్, ఎన్.ఎ.డి., విశాఖ
కావ్య సమీక్ష : డా॥ కె.జి. వేణు, ప్రముఖ రచయిత, విశ్లేషకులు, ప్రయోక్త
ఆప్త వాక్యం : శ్రీ వల్లూరు శివప్రసాద్, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ప్రత్యేక ఆహ్వానితులు : శ్రీ భరణికాన రామారావు, సంపాదకులు, ఫీచర్స్ ఇండియా దినపత్రిక
ఆచార్య అయ్యగారి సీతారత్నం, విశాఖ అరసం ఉపాధ్యక్షులు
మిత్రవాక్యం : ఇందూరమణగారు, సంపాదకుడు, సాహో మహామాసపత్రిక
అభినందనలు : శ్రీయుతులు యం. పైడిరాజు, ఎ.వి.ఆర్ మూర్తి, వి.ఎ. రాజు, బొట్ట అప్పారావు, కె. సోములు, ఆళ్ల అప్పల నారాయణ, చిన్న పల్లా జగదీష్
స్వాగతం : యస్. హనుమంతరావు
వందన సమర్పణ : పి. శ్యామ్ సుందర్

అందరూ ఆహ్వానితులే

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం



Invitation

DESI GHAR

www.desigharshop.com

PRESENTING A WIDE RANGE OF PRODUCTS IN HANDLOOM

- Bed Sheets
- Hand Gloves
- Aprons
- Bed Spreads
- Table Cloths
- Towels
- Door Curtains
- Door Mats
- Place-Mats



VENUE AT
HOTEL Daspalla
Hospitality By Passion
SURYA BAGH, VIZAG

Date: 24-07-2022 to 14-08-2022
Time: 10.30 am to 9.00 pm

Welcome to this Export Quality Collection and Experience the timeless beauty of handlooms


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.